
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 15, ఏప్రిల్ 2025 16 పేజీలు

9వ పేజీలో...

# మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు అంబేడ్కర్

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## సీతారామ అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ సివిల్‌వర్కుల్లో చోటుచేసుకున్న అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. సోమవారం దీనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాలను ప్రముఖంగా బహిర్గతం చేసిన నేపథ్యంలో నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించినట్లు తెలిసింది. కొన్ని గంటల ట్రయల్‌రన్ కే ముల్కలపల్లి మండలంలోని కాలువల "సూపర్ ప్యాసెజ్ స్ట్రీమ్‌క్రాస్" పిల్లర్ నిలువునా నేలకూలిన ఉదంతంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం ఈమొత్తం సివిల్ వర్కుల నాణ్యతపై అధ్యయనంచేసి నివేదిక సమర్పించాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు సూచించినట్లు ఉప్పందింది.

# సీతారామ లిఫ్ట్‌లో.. అవినీతి పారుదల

## రూ.కోట్ల ఖర్చుతో పనికిమాలిన పనులు

అశ్వారావుపేట : ప్రభాతవార్త

నాడు బిఆర్ఎస్-నేడు కాంగ్రెస్., ప్రభుత్వాలేవైనా "సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్" భారీ ప్రాజెక్ట్‌ని ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయో మనందరికీ తెలియంది కాదు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి జలాలను కొంత ఒడిసిపట్టి., ఈ నిధిని పొలాలవైపు మళ్ళించేందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మరికొందరు రాజకీయ ప్రముఖులు పాటుపడ్డ,

2 లో..



- పర్యవేక్షణ లోపమే శాపమా
- ఇరిగేషన్‌కి ఒంటిమీద స్పృహ ఉందా లేదా
- కట్టడాలు కూలుతుంటే మెలకువగా ఉన్నారా
- అడవుల్లో చేసిన పనుల బతుకంతా ఇంతేనా
- వాగుల్లోని దుబ్బ ఇసుకతో పనికానిచ్చారు
- మొత్తం ప్రాజెక్ట్ నాణ్యతపైనే అనుమానాలు
- జాతీయ గిరిజన కమీషన్‌లో ఫిర్యాదుకి రంగం సిద్ధం

## సీతారామ ప్రాజెక్టు అవినీతిపై కేంద్రానికి ఫిర్యాదు

అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలి...

విజిలెన్స్ విచారణ జరిపించాలి : బిజెపి నేత పొంగులేటి..

సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు పనులలో జరుగుతున్న నాసిరకం పనులు అవినీతిపై విజిలెన్స్ కమిటీసే సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి జాతీయ నాయకుడు,



2వ పేజీలో...

# రైతులను ముంచిన.. అకాల వర్షాలు

రెక్కలు ముక్కలు చేసుకొని రైతు పండించిన పంటను చేతికి వచ్చే ముందు అకాల వర్షం ముంచేసింది....రైతు కష్టానికి ఫలితం దక్కుతుందనే గ్యారెంటీ ఉండదు.. కోడి పిల్లను గద్ద తన్నుకు పోయినట్లు , అకాల వర్షము, లేదా ఈదురు గాలులు పంటను పాడు చేయవచ్చు... ఇప్పుడు అదే జరిగింది... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 5 వేల ఎకరాల్లో వరి ధాన్యం తడిసిపోయింది .... 1200 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతిన్నది... గాలి దుమారం చెట్లకు ఉన్న కాయలను దులిపేసింది... ఇక రోడ్ల వెంట , మెట్ట పొలాల్లో ఆరబోసిన వేలాది టన్నుల ధాన్యం తడిసి ముద్దయింది... కొన్ని ప్రాంతాల్లో చేతికొచ్చే మొక్కజొన్న పంట కూడా తడిసిపోయింది...

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

## మామిడితో సహా కోట్ల రూపాయల పంట నష్టం

వేలాది ఎకరాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత ఐదు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు ఈదురుగాలుల కారణంగా వరి మామిడి మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరి పంట ఉమ్మడి జిల్లాలో సుమారు పదివేల ఎకరాల పరిధిలో దెబ్బతిన్నట్టు రైతు సంఘాలు చెబుతుండగా, అధికారులు మాత్రం 4 వేల ఎకరాల పరిధిలో ధాన్యం దెబ్బతిన్నదని

2 లో..








వార్త ఎఫెక్ట్

# తల్లి ఒడికి చేరిన.. శిశువులు

చింతకాని ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పేదరికం నెపంతో ఇరువురు కవల ఆడ నవజాత శిశువుల్ని ఇతరుల ఒడికి చేర్చి చేతులు దులుపు కొని ఏమి తెలియనట్టు నటించిన తల్లిదండ్రులకు ఐసిడిఎస్ అధికారులు కళ్ళు తెరిపించారు. కనుమ రుగైన పసికందుల వ్యవహారంపై ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి శిశు వుల జాడ పై ఆరా తీసి ఎట్టకేలకు 14 రోజులకు తల్లి ఒడిలోకి శిశువులను చేర్చారు. ఈనెల 14వ తేదీన 'ఆడ శిశు వుల జాడేది 'అనే కథనాన్ని 2వ పేజీలో...

స్థోమతలేక చైల్డ్ వెల్ఫేర్ సంస్థకు పిల్లలను అప్పగించిన తల్లిదండ్రులు..

ఆడపిల్లలను ఎవరు విక్రయించినా ఉపేక్షించేది లేదు

## సీతారామాలిఫ్ట్‌లో అవినీతి పారుదల

(మొదటి పేజీ తరువాయి..)

పడుతున్నా తాపత్రయం కళ్ళముందు కదలాడుతున్నది. నదినుంచి 40 టిఎంసి నీటిని ఉమ్మడి ఖమ్మం జిల్లాల వైపుకి దారి మళ్ళించి 6.74లక్షల అదనపు ఆయకట్టుకి ఊపిరిలూదాలనే భగీరథ సంకల్పమిది. ఇంతటి పవిత్ర కార్యాన్ని సాకారం చేయాల్సిన నీటిపారుదల శాఖ ఇంజనీర్లు చేస్తున్నదేమిటి ? వీళ్ళకి ఎంత కావాలంటే అంత డబ్బుని ప్రభుత్వం ఇస్తున్నది కదా., చేయాల్సిందల్లా పనులు నాణ్యంగా ఉండేలా చూడ్డమే కదా. ఆ మాత్రం బాధ్యత కూడా లేకుండా వ్యవస్థని గాలికొదిలేసి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారనే అపప్రదని ఇంజనీర్లు ఇప్పుడు మోయాల్సి వస్తున్నది. లేకపోతే ముల్కలపల్లి మండలంలోని ఫ్లడ్‌డైవర్షన్ పిల్లర్ ఎందుకు కూలుతుంది. నాణ్యత లేకపోతేనే కదా. అందుకు ఇంజనీర్ల పర్యవేక్షణా లోపం కాదా. ఏం సమాధానం చెబుతారు జరిగిన విధ్వంసాన్ని ఎలా సమర్ధించుకుంటారు. పనులింకా పూర్తికాలేదంటూ ఓ అధికారి సన్నాయినొక్కులు నొక్కారు. అంటే జరిగిన పనులు మట్టిపాలైనా ఫర్వాలేదా. అసలీ సమాధానం ఏమిటి ? వర్క్ పెండింగ్ ఉన్నంతమాత్రాన నిర్మాణం పూర్తయిన భాగాలు నాశనమౌతాయని అలా జరిగినా ఇబ్బంది లేదని వారి ఉద్దేశ్యమా ? ఈనాటి రెండవ భాగపు వార్తలో మరింత లోతైన అంశాలను స్పృశించే ప్రయత్నం చేద్దాం.

**ప్రాజెక్ట్ పూర్తయిపోయిందన్న ఇరిగేషన్**

కట్టడాలు కూలుతున్న ప్రస్తుత దుస్థితిలో ఓ ఇంజనీర్ చెప్పిన బాధ్యతారాహిత్య సమాధానాన్ని గుర్తుచేసుకుందాం. పనులు పూర్తికాలేదని, అందువల్ల పిల్లర్‌కూలినా మళ్ళీ కాంట్రాక్టర్ ఖర్చుతోనే పూర్తిచేయిస్తామన్నారాయన. కానీ రాష్ట్ర నీటిపారుదల ఉన్నతాధికారులు ఈ సీతారామా లిఫ్ట్ కి సంబంధించి ఈమధ్యనే ఒక సుదీర్ఘ వివరణ (డిస్క్రిప్షన్) ని వెబ్‌సైట్‌లో పెట్టారు. దాన్ని పొరులెవరైనా చూసుకోవచ్చు. అందులో అధికారికంగా చెబుతున్న వివరాలిలా ఉన్నాయి. ఈ మెగా ఎత్తిపోతలకు 2018 సంవత్సరంలో తొలి మంజూరుగా రూ.7926.147 కోట్ల తో మొదలై అది 2018 చివరినాటికి రూ.13057.98కోట్ల అదనపు గ్రాంట్‌కి ఎగబాకింది. 1 నుంచి 8 ప్యాకేజీలుగా విభజించవడిన పనులకు గానూ మొత్తం 104.400 కిలోమీటర్ల మెయిన్ కెనాల్ నిర్మాణం జరగాల్సి ఉన్నది. ఈమధ్యలో 3 ప్రధాన పంప్‌హౌస్‌లు నీటిని ముందుకు తోస్తాయి. ఎర్త్‌వర్క్ 11 లక్షల క్యూబిక్‌మీటర్లు, సిమెంట్ కాంక్రీట్ పోర్షన్ 83లక్షల క్యూబిక్స్, అలానే సిసి లెయింగ్, సిఎం అండ్ సిడి వర్కులతో కలిపి వాల్యూఆఫ్ వర్క్ పూర్తయింది. దీనికిగానూ రూ.5316 కోట్ల అదనపు అంచనాల మంజూరునుంచి రూ.5190.04 కోట్ల బిల్లుల్ని టాక్స్‌తో కలిపి ఇప్పటికే ఆయా ఏజన్సీలకు (కాంట్రాక్టర్లకు) చెల్లించేశామని సైట్‌లో పొందుపరచిన డిస్క్రిప్షన్‌లో చాలా స్పష్టంగా వెల్లడించారు. ఈ కాలువల పోర్షన్లోని 88 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్‌కి సంబంధించి ( మొత్తం 99.88 కిలోమీటర్ల పొడవు) తవ్వకాల ప్రక్రియ అంతా తుదిదశకు చేరిందన్నారు. అంతే కాదు దుమ్ముగూడెం మొదలుకుని సత్తుపల్లి ట్రంక్ దాకా ఈ మధ్యలోని 8 ప్యాకేజీల పనుల్లో 92శాతం అన్నిరకాల పనులూ పూర్తిచేసేసినట్లు ప్రకటించారు. దీన్నిబట్టి ఏమి తెలుస్తున్నది. పూర్తయిన అన్ని పనులకూ బిల్లులు చెల్లించారనే కదా. మరి పూసుగూడెం-కమలాపురం మధ్యలో కూలిన కట్టడాలకూ ఆ పద్దుకింద డబ్బులు ఇచ్చారా లేదా ? ఇచ్చే ఉంటారు. ఎందుకంటే భవిష్యత్తులో ఇలా కూలుతుందని ఇరిగేషన్ కలగనదు కదా. అందుకని పేమెంట్ ఐపోయే ఉండాలి. అవ్వకపోతే కాంక్రీట్ పని పూర్తయినా ఇంకా పెండింగ్ ఎందుకు పెట్టుకున్నారో దానికైనా సమాధానం చెప్పాలి. ఒకవేళ ఇదే నిజమైతే అసలు కాంట్రాక్టర్ ఎందుకు ఒప్పుకుంటాడు. తన బిల్లు తనకిమ్మని ఒత్తిడి చేసి ఉండాలి కదా. కాబట్టి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఇంజనీర్లు వత్తాసు పలకడం సహేతుకం కాకపోవచ్చు. ప్రాజెక్ట్ స్టార్టింగ్ పాయింట్ నుంచి అడుగడుగునా కాలువల్లోని సమస్త లోపాలనూ రేపటినుంచీ ఆధారాలతో బయట పెట్టడానికి ప్రభాతవార్త టీం కృషిచేయనున్నది. దాదాపు కాలువలు చాలాచోట్ల శిథిలావస్థకు వచ్చినట్లు వార్తలు వినవస్తున్నాయి. క్షేత్రస్థాయి సందర్శనలో ఇంకెన్ని అంశాలు బయటకి వస్తాయో చూద్దాం. ఏదిఏమైనా ఇరిగేషన్ ఇంజనీర్ల పర్యవేక్షణ ఏమాత్రం లేదనేది తెలిపోతున్నది. ప్రభుత్వం డబ్బు ఇవ్వగలదు గానీ., దగ్గరుండి మంత్రులు..ఈఎన్‌సిలు చూడలేరుకదా. వీళ్ళేమో ఇలా భ్రష్టుపట్టిస్తున్నారు. అడవుల్లో గుట్టుగా జరిగే ఈ కాంక్రీట్ నిర్మాణాలకు గోదావరి ఇసుక లీడ్‌గా ఉంటే.,సమీప వాగుల్లోని దుబ్బ ఇసుకని వాడేస్తున్నారని(సత్తుపల్లి ట్రంక్ సహా) ఇదివరకే ప్రభాతవార్త బహిర్గతం చేసిన విషయం తెలిసిందే. సరే.,ఇదిలా ఉంటే కొన్ని గిరిజన సంఘాలు ముల్కలపల్లి మేడిగడ్డ వ్యవహారాన్ని జాతీయ గిరిజన కమీషన్‌కి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేశారు.



## తల్లి ఒడికి చేరిన శిశువులు

(మొదటి పేజీ తరువాయి..)

వార్తా జాతీయ దినపత్రికలో ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో స్పందించిన ఐసిడిఎస్, పోలీస్ అధికారులు శిశువుల ఆచూకీ కోసం రంగ ప్రవేశం చేసి సోమవారం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. 24 గంటలు గడవక ముందే పసికందుల జాడను తెలుసుకొని తల్లిదండ్రుల ఒడికి చేర్చారు. ఆ శిశువులను చూసిన తల్లిదండ్రులు గతంలో మాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ఇప్పుడు పుట్టిన కవల పిల్లలను పోషించడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, పోషించలేమని ఐసిడిఎస్ అధికారులకు తెల్పి చెప్పడంతో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ పి ఓ ఎన్ ఐ సి సంస్థ సూపరిన్టెండెంట్ యశోదకు ఆ శిశువులను పోలీసుల సమక్షంలో అప్పగించారు. దీంతో 12 రోజులుగా ఆచూకీ పై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. భవిష్యత్తులో ఆడపిల్లల్ని విక్రయించిన వారిని ఉపేక్షి ంచేది లేదని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ కమలప్రియ హెచ్చరించారు.

## పోలీసు మనోభావాల్ని దెబ్బతీయొద్దు.,

### అసత్య ఆరోపలు నిరాధారం

**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 14 ప్రభాత వార్త :**

నిత్యం రాత్రింబవళ్ల విరామం ఎరగకుండా ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసుల మనోభావాలను దెబ్బతీయొద్దని సోమవారం రాత్రి పోలీస్ కమిషనరేట్ ప్రకటన విడుదల చేశారు. జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్గా పనిచేస్తున్న మన్నుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓర్స్ నరసింహారావు (30) అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయమాటలతో మోసగించాడు, ఈ ఏడాది ఏప్రిల్ 8న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రిల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిధిలో పోలీస్ శేషన్న ఫిర్యాదు నమోదు చేశారు, అప్పటికే సెలవు పై వెళ్లిన కొనిజర్ల ఎస్సై తిరిగి ఈరోజు సోమవారం విధులు కాదురయ్యారు, ఈ నేపథ్యంలో బాలిక తండ్రులు అక్కడ పోలీస్ స్టేషన్ వెళ్లి బాలిక కిడ్నాప్ కేసులు రామ నరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ సహకరించాలని పేర్కొన్నారు. ఇన్స్పెక్టర్ రవికి ఫోన్ చేసి మైనర్ భారత్ కిడ్నాప్ చేసి ఉంచాలని పోలీస్ తీసుకురావాలని సూచించారు, కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ చేసాడని వివరించారు, ఈ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్కు రావాలని సూచించిన కొండగట్టు ఎస్సై వేధిస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండించారు, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసు మనోభావాలను దెబ్బతీయడం సరికాదని పేర్కొన్నారు, కిడ్నా ప్ చేసి త్వరలో చేదించిన జరుగుతుంద ని ఈ కేసులో ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరికి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రెహమాన్ తెలిపారు

## సీతారామ ప్రాజెక్టు అవినీతిపై కేంద్రానికి ఫిర్యాదు...

(మొదటి పేజీ తరువాయి..)

కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల పార్టీ ఇన్చార్జి, తెలంగాణ కోర్ కమిటీ మెంబర్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశ్వాపురం మండలం నుండి గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా సరఫరా చేయాలని వేల కోట్ల రూపాయలు హెచ్చించే నిర్మిస్తున్న ఈ పనులు నాణ్యత లోపం అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ములకలపల్లి మండలం పూసుగూడెం పంప్ హౌస్ పరిధిలోని పిల్లర్ ధ్వంసం పై వార్తలో వచ్చిన కథనాలకు పొంగులేటి స్పందించి ఫోన్ ద్వారా సోమవారం ప్రభాతవార్తకు పై విధంగా చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఆయువుపట్టుగా ఉన్న అశ్వాపురం మండలం మొండికుంట, ములకలపల్లి మండలం పూసగూడెం, అన్నపురెడ్డిపల్లి మండలం కమలాపురం,వద్ద ఈ పంప్ హౌస్ లు ఒక్కొక్కటి దాదాపు 1000 కోట్ల రూపాయల అంచనాతో నిర్మించిన, దమ్మపేట మండలం గండుగులపల్లి వద్ద దాదాపు 350 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ పంప్ హౌస్ నిర్మాణాల తీరుపై విజిలెన్స్ కమిటీ సే సమగ్ర విచారణ జరిపించాలని పొంగులేటి డిమాండ్ చేస్తున్నారు. కోట్ల రూపాయలతో నిర్మించే విలువైన పనులు దీర్ఘకాలికంగా ఉండాల్సినవి కేవలం ఏడాది కాలంలోనే కూలిపోతుంటే కాంట్రాక్టు ఏజెన్సీ కి వత్తాసు పలికే అధికారుల పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. ఈ సీతారాం ప్రాజెక్టు పనులు విషయంలో దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్న చందంగా ఉందని ఈ ప్రాజెక్టు ప్రారంభం అశ్వాపురం నుండి సత్తుపల్లి ట్రంకు వరకు దాదాపు 200 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న14 ప్యాకేజీలను విజిలెన్స్ కమిటీ చే సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై తాను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పొంగులేటి సుధాకర్ రెడ్డి చెప్పారు.

## రైతును ముంచిన అకాల వర్షాలు

(మొదటి పేజీ తరువాయి..)

అంచనా వేశారు. ఇక మామిడి పంట ఖమ్మం జిల్లాలో ఎనిమిది వందల ఎకరాల పరిధిలో దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేయగా , సుమారు 250 ఎకరాల పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా మామిడి తోటలు దెబ్బతిన్నాయి. వరి పంట ఖమ్మం జిల్లాలో అత్యధికంగా వైరా మండలంలో 16,90 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేగా రైతులు రైతు సంఘం నాయకులు మాత్రం మూడు నుంచి నాలుగు వేల ఎకరాలకు పైగా వరి పంట దెబ్బతిన్నదని చెబుతున్నారు. ధాన్యం కల్లూరు మండలంలో 10,18 ఎకరాల్లో వరి పంట దెబ్బతినగా, తల్లాడ మండలంలో 350 ఎకరాల పరిధిలో ధాన్యం తడిసిపోయిందని అధికారులు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కల్లూరు , తల్లాడ , వైరా ,మూడు మండలాల పరిధిలోనే



అధికారులు అంచనాలు వేసి మొత్తం 3 వేల 94 ఎకరాల్లో, వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. కాగా మొక్కజొన్న పంట మాత్రం అధికారుల అంచనా ప్రకారం 30 ఆరు ఎకరాల పరిధిలోనే దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా ఇక మామిడి పంట నష్టానికి సంబంధించి ఉద్యానవన శాఖ అధికారులు వేసిన అంచనా ప్రకారం, ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కల్లూరు మండలంలో 326 ఎకరాల్లో మామిడి పంటదెబ్బతినగా , పెనుబల్లి మండలంలో 245 ఎకరాలు , చింతకాని మండలంలో 125 ఎకరాలు , మధిర రెండు ఎకరాలు, బోనకల్లు మండలం పరిధిలో 12 ఎకరాలు , ఇలా మొత్తం సుమారు 800 ఎకరాల పరిధిలో మామిడికాయలు రాలిపోయి నష్టం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. మామిడి రైతులు మొత్తం 716 మంది అకాల వర్షాల దెబ్బకు నష్టపోయినట్టు తెలిపారు. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా మామిడి పంటతో పాటు అరటి పంటకు కూడా నష్టం వాటిల్లినట్లు రైతులు పేర్కొంటున్నారు. అశ్వరావుపేట ,దమ్మపేట మండలాల పరిధిలో పామాయిల్ తోటలు మినహా ,మిగిలిన పంటలన్నీ దెబ్బతిన్నాయని రైతులు చెబుతున్నారు. అశ్వారావుపేట ప్రాంతంలో గత నాలుగైదు రోజులుగా పెద్ద ఎత్తున ఈదురు గాలులువడంతో వృక్షాలు నేలకొరకడంతో పాటు విద్యుత్ స్తంభాలు కూడా కొన్నిచోట్ల కింద పడ్డాయి దాంతో విద్యుత్తు సరఫరా లో తీవ్రమైన అంతరాయం ఏర్పడింది......

**కల్లూరు లో అత్యధిక వర్షపాతం**

ఆదివారం కురిసిన వర్షం కల్లూరు మండలంలో అత్యధికంగా 42 సెంటీమీటర్లు గా నమోదయింది. అదేవిధంగా చింతకానిలో 32 సెంటీమీటర్లు వర్షం కురవగా, జిల్లాలో మొత్తం 17 మండలాల పరిధిలో వర్షపాతం నమోదయింది అత్యల్పంగా వెర్రిపాలెంలో ఒకటి పాయింట్ రెండు సెంటీమీటర్లు వర్షం కురిసింది. జిల్లా మొత్తం వర్షపాతం 196.8 సెంటీమీటర్లు కాగా సగటున 9.4 సెంటీమీటర్లుగా నమోదయింది.

# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తి కావాలి

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14 ః



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి కావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తితో సింగరేణి సంస్థను కాపాడుకోవాలన్నారు. ప్రతి రోజు అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు అభినందనలు తెలిపారు. తొలుత ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, యూనియన్ల నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నాయకులు ఎస్.రమేష్, డి.శ్యాంసుందర్, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, మధన్‌నాయక్, కళ్యాణ్‌రాం, మధుసూదన్, శోభన్‌బాబు, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఓంకార్‌బాబు, కె.శ్రీనివాస్, వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సాయిల సురేష్, ఎం.నర్సింహారావు, జి సతీష్‌కుమార్, మేకల ఈశ్వరరావు, కుమారస్వామి, ఎం.నాగేందర్, బూక్యా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు, విద్యుత్ ఉద్యోగులకు సన్మానం

### - అంబేద్కర్ జయంతి సందర్భంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యుత్ ఏఈ పి. వెంకట్ ను, కల్లూరు పంచాయతీ ఈఓ నంది శెట్టి నాగేశ్వరావు ను, వారి సిబ్బందిని, పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వారి సేవలను గౌరవించాలని ఉద్దేశంతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించిన కారుణ్యమూర్తి రెడీమేడ్ డ్రెస్సెస్ యజమాని ఉబ్బన రాంబాబు, కాంగ్రెస్ మండల నాయకులు యాసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో పసుమర్తి చంద్ర రావు సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్ హాజరై అంబేద్కర్ జయంతి రోజు ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో మంచి విషయమని , పంచాయతీ సిబ్బంది సేవలను, విద్యుత్ సిబ్బంది సేవలను కొనియాడారు. అంతేకాకుండా దాతలు ఈ మంచి కార్యక్రమాన్నిఈ రోజున చేయడం చాలా మంచి విషయమని అందరూ వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# గంట వ్యవధిలోనే భార్య, భర్త మృతి

### - గ్రామంలో నెలకొన్న విషాదం

నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:





వృద్ధ దంపతుల ఫైల్ ఫోటోలు

గంట వ్యవధిలోనే భార్య, భర్త మృతి చెందిన సంఘటనతో రామచంద్రపురం గ్రామంలో విషాదం నెలకొంది. కేవలం గంట వ్యవధిలోనే భార్యాభర్తలు భూధాటి యశోద, హనుమారెడ్డి మృతి చెందారు. హనుమా రెడ్డి భార్య యశోద ప్రమాదవశాత్తు సోమవారం ఇంట్లో కింద పడి తలకి బలమైన గాయం కావడంతో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ యశోద మృతి చెందింది. భార్య మరణించిందన్న సమాచారం విన్న హనుమా రెడ్డి గుండె పోటుతో మరణించాడు. ఒక గంట వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారిని కడసారి చూసేందుకు గ్రామస్థులు, బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు.

# అద్భుతమైన చట్టం భూభారతి చట్టం

### - భూభారతి చట్టం వలన రైతులందరికీ మేలు

### - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14 ః

అద్భుతమైన చట్టం భూభారతి చట్టమని, రాష్ట్రప్రభుత్వం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు రైతువేధికలో లైవ్‌వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రారంభిచుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి చట్టం వలన అనేకమంది రైతులు ఇబ్బందులపాలయ్యారని, రైతుల సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం వలన రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన అనుకూలమైన చట్టం భూభారతిచట్టమని అన్నివిధాలుగా రాష్ట్రప్రభుత్వం ఆలోచించి మేధావుల సూచనలు తీసుకొని అన్నివర్గాల వారి ధరఖాస్తులను పరిశీలించి భూభారతిచట్టాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ తాతారావు, ఏవో రాహుల్‌రెడ్డి, ఏఈవోలు కొమరం లక్ష్మణరావు, హారిక, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కూరపాటి సౌజన్య, శివసైదులు, కూచిపూడి బాబు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# చోరీ చేసిన నిందితుడి అరెస్ట్..

### - 19.9 తులాల బంగారం, 20తులాల వెండి స్వాధీనం..

### - 24 గంటల్లో కేసును చేదించిన ఇల్లెందు పోలీసులు..

### - పోలీసులకు రివార్డు అందజేసిన డిఎస్పి..

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:



పట్టణంలోని బస్టాండ్ వద్ద ఓ ఇంట్లో దొంగతనం చేసిన నిందితుడుని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12వ తేదీ తెల్లవారుజామున కొత్త బస్టాండ్ సమీపంలోని పెద్దపల్లి కుమారస్వామి ఇంట్లో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, నిందితుడి ఆచూకీ కోసం ఎస్ హెచ్ ఓ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో 4 బృందాలను పంపినట్లు తెలిపారు. ఈనెల 14న బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద ఇల్లందు ఎస్ఐ వాహనాల తనిఖీలు చేస్తున్న క్రమంలో హైదరాబాద్ ఉప్పు గూడకు చెందిన కోరి రాహుల్ (23) అనుమానాస్పదంగా కనిపించడంతో పాటు కంగారు పడుతున్నట్లు గమనించి అతని వద్ద ఉన్న బ్యాగును చెక్ చేయడం జరిగిందన్నారు. ఆ బ్యాగులో 19.9 తులాల బంగారం, 20 తులాల వెండి ఉందని, ఇది ఎక్కడిదని అడుగగా దొంగతనం చేశానని అంగీకరించినట్లు తెలిపారు. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించి పూర్తిస్థాయిలో విచారించడం జరిగిందన్నారు. నిందితుడు కోరి రాహుల్ పై ఇప్పటికే 6 కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు. ఏది ఏమైనా 24 గంటల్లో భారీ చోరీని ఛేదించిన ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారని డిఎస్పి తెలిపారు. కేసును చేదించిన పోలీసులకు రివార్డు.. 19.9 తూలాల బంగారం, 20 తులాల వెండి చోరీ విషయంలో సమయస్ఫూర్తితో, చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులకు రూ. 1000 రివార్డును ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను అందజేశారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు నాగుల్ మీరా పఠాన్, సూర్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద ఏడుగురిపై కేసు నమోదు

### - మణుగూరు సీఐ సతీష్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14 ః

మణుగూరు మండలం గుట్టమల్లారం సర్వే నెంబర్ 49, 33లో ప్రభుత్వ భూమిని కబ్జాచేసి ఆక్రమించుకొని అక్రమనిర్మాణాలు చేస్తున్న ఏడుగురిపై చీటింగ్, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు మణుగూరు సీఐ సతీష్‌కుమార్ సోమవారం తెలిపారు. మణుగూరు తహాశీల్దార్ రాఘవరెడ్డి ఇచ్చిన ధరఖాస్తు ఆధారంగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం బేతంచర్ల వెంకటేశ్వర్లు అలియాస్ గిన్నెలకొట్టు వెంకటేశ్వర్లు, గోవర్థన్ అనే వ్యక్తులు ప్రభుత్వ భూమిని ప్లాట్లుగాచేసి విక్రయించారు. ఈ భూముల్లో అక్రమనిర్మాణాలు చేస్తున్న డేగల వెంకట్, రాము, బొడ్డు పుల్లారావు, అబ్రహం, సతీష్, అక్కినపల్లి ప్రదీప్‌శాస్త్రీలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బేతంచర్ల వెంకటేశ్వర్లు, గోవర్థన్ అనే వ్యక్తులు ప్రభుత్వ భూములను పట్టాభూములుగా చెబుతూ పలువురికి భూములు విక్రయించారని తెలిసింది. ఎవరైనా బాదితులు ఉంటే పోలీస్‌స్టేషన్లో ధరఖాస్తు ఇస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# భద్రాచలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మిన్నంటాయి. అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, పలు చోట్ల అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. మరికొన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అంబేద్కర్ ఆశయాన్ని వివరించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**నేటి తరానికి అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకం.. ఎమ్మెల్యే డా.తెల్లం**

నేటి తరానికి అంబేద్కర్ సేవలు స్ఫూర్తిదాయకమని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం మాలమహానాడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ, భద్రాచలం కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, పుతిక ప్రకాష్, బాసిబోయిన మోహనరావు, అంబటికర్ర కృష్ణ, రావూరి రవి కిరణ్,యువజన నాయకులు డేనియల్ ప్రదీప్,కొల్లిపాక శివ, బద్ది బాబి.సోషల్ మీడియా నాయకులు ఇమంది నాగేశ్వరరావు.మహిళా నాయకులు పూజల లక్ష్మి, శారద స్రవంతి, చినిగిరి జ్యోతి , పోడుతూరి రమాదేవి, గుద్దేటి సరోజి, కలివేలి మంగా, సలిగంజి మంగ, తదితరులు పాల్గొన్నారు.

**ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో**

ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాతమార్కెట్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**-బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీసీ కేశవ్. బోడ సత్యనారాయణ. చెల్లుబోయిన వెంకన్న. వనమా వెంకన్న. యువ మోర్చా జిల్లా నాయకులు. ములిశెట్టి నిఖిల్. అన్నం హరీష్. అన్నం సాయి లక్ష్మణ్. గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్. మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య. క్రాంతి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

**-ఆల్‌పెన్షనర్స్ కార్యాలయంలో**

భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, కే.ఎస్.ఎల్.వీ.ప్రసాద, చంద్ర సుబ్బయ్యచౌదరి, ఎస్.రాజబాబు, టి.శివప్రసాద్, విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, రమణలు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీ.తిరుమలరావు, ఎం.కిషన్‌రావు, చుక్క రాంబాబు, కన్నయ్యలాల్, తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే అగ్నిమాపక వారోత్స వాలు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఎమ్మెల్యేతెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. ప్రజలకు పలు అగ్నిప్రమాదం గూర్చి జాగ్రత్తలను వివరించారు. అనంతరం పోస్టర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అతికించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం అగ్నిమాపక కేంద్రం ప్రధాన అగ్నిమాపకులు యమ్.డి. సాధిక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ నిర్మాణ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చింతగుప్ప గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుర్రం రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగంతో అనేక మంది బడుగు బలహీన వర్గాలు ఉన్నత చదువులు, ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఇంచార్జ్ కొప్పుల నారాయణ, ఉపాధ్యక్షుడు జక్కా వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వేరువేరుగా నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగం వికసించడంలో అంబేద్కర్ కృషి మరువలేనిదని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంకా శ్రీనివాసరావు, కుంజా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, తెల్లం భీమరాజు, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, పొడియం వెంకటరమణ, కొర్సా రాఘవ, పాయం శేఖర్, జీరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, తెల్లం హరికృష్ణ, శిరపు అప్పలరెడ్డి, సిద్ధి ప్రవీణ్, కారం నవీన్, నటరాజస్వామి తదితరులు పాల్గొన్నారు.

**-సీపీయం పార్టీ ఆధ్వర్యంలో**

అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సీపీయం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాల నివాళులు అర్పించారు. డా.అంబేద్కర్ తీసుకువచ్చిన రిజర్వేషన్, హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సరియం ప్రకాష్, తదితర నాయకులు నాయకులు పాల్గొన్నారు.

**-బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ భారతదేశానికి సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, దామెర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరరావు, వాగె కిట్టు, జంగిటి రాము, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల కోసం విశేష కృషిచేసిన అంబేద్కర్

**-చర్ల సీఐ ఏ.రాజువర్మ**

**చర్ల, ఏప్రిల్ 14, ( ప్రభాతవార్త ) :**
బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన



మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చర్ల సీఐ ఏ రాజు వర్మ అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి సూచనల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన చర్ల సీఐ ఏ రాజు వర్మ , ఎస్ ఐ ఆర్ నర్సిరెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో సీఐ రాజు వర్మ మాట్లాడుతూ అట్టడుగు బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరాధ్యుడుగా కొనియాడబడే భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం బలహీన వర్గాల ప్రజలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు,దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు మండల గౌరవ అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ బోళ్ల వినోద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటమల్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చీదరగడ్డ రవి, భద్రాచలం నియోజకవర్గ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయ రావు, నిట్ట అబ్బులు, రుంజాసుమన్, తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ,రుంజా రాజా, మైపా జోగారావు, కోడి రెక్కల వెంకటేశ్వర్లు,ఇప్పా ప్రభుదాస్, చీదరగడ్డ వినోద్, మైస కాసుబాబు,కొంగూరు ప్రదీప్ కుమార్, బట్ట అనిల్, కర్రీ చింటూ, తోట అభిషేక్, రుంజ సోను,రుంజా ప్రకాష్, నిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతావాది వనజీవి రామయ్య

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి పార్క్‌లో సోమవారం జరిగిన వనజీవి రామయ్య సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటటమే పర్యావరణ పరిరక్షణగా భవించటమే కాక, తన జీవితం మొత్తం విత్తనాలు సేకరించటం, మొక్కలు నాటటానికే వినియోగించిన మహానీయయుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి దరిపల్లి రామయ్య అని అన్నారు. అనంతరం రామయ్య స్మారకార్థం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు, సభాధ్యక్షులు యేగి సూర్య నారాయణ, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు ఆకిశెట్టి ఉమా శంకర్ నాయుడు, గౌరవాధ్యక్షులు జీ.ఎస్.శంకర్, పల్లింటి దేశప్ప, డాక్టర్ గోళ్ళ భూపతి రావు, కామిశెట్టి కృష్ణార్జునరావు, భీమవరపు వెంకట రెడ్డి, ఎల్.వెంకటేశ్వరరావు, శ్రీరంగం సంపత్, డా. కృష్ణ ప్రసాద్, లాయర్ పామరాజు తిరుమలరావు, గంగాధర వీరయ్య, బండారు తిలక్,ఆర్డీవో శోభన్, గంగా భారతి, రాణి, అమరగిరి వెంకటేశ్వర్లు, విజయ్ గోపాల్, మల్లాడ శ్రీధర్, ఖాదర్ పాషా, సిరికి రవి, కంచెర్ల లిఖిత్, కంచెర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలను శుభ్రం చేసిన అభిమానులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద అందరికి స్ఫూర్తి పొందేలా నిర్మించిన అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండడంతో అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ అభిమానులు సుదూర ప్రాంతం నుంచి వచ్చి శుభ్రపరిచి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కృష్ణసాగర్ గిరిజన గురుకుల ప్రిన్సిపల్ ఎం.దేవదాసు, భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల అధ్యాపకుడు తోటమళ్ళ బాలయోగి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు తెల్లం నరేష్, మానవహక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం ప్రదీప్‌కుమార్‌లు సోమవారం ములకపాడు గ్రామం వద్ద అంబేద్కర్ విగ్రహ ప్రాంగణ పరిసరాలలో ఉన్న చెత్తా, చెదారాన్ని పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అంబేద్కర్ విగ్రహాన్ని నీటితో శుభ్రపరిచే అనంతరం విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించి అంబేద్కర్ అడుగు జాడలో నడుస్తామని, ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ పూనారు. వీరు తీసుకున్న చొరవ పట్ల ఆ ప్రాంత ప్రజలు వారిని ప్రశంసించారు.

# తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు అభ్యంతరకరం

**-ఖండించిన తూర్పుకాపులు**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
గతంలో తెలంగాణ బీసీ కులాల జాబితా నుంచి తూర్పు కాపులతో సహా 26 కులాలను తిరిగి బిసీల జాబితాలో చేర్చే విషయమై పరిశీలించడానికి నిర్ణయించినట్లుగా ఇటీవల బీసీ కమీషన్ ప్రకటించిందని, బీసీ నాయకుడిగా స్వాగతించాల్సిన తీన్మార్ మల్లన్న, ఇతర నాయకులు బీసీ కమీషన్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని వ్యాఖ్యానించడం మా మనోబావాలను దెబ్బ తీసిందని ఖమ్మం జిల్లా తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంక్షేమ సంఘం భద్రాచలం మండల కమిటీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనేక గ్రామాలు, పట్టణాలలో వివిధ వృత్తులలో శ్రమిస్తూ జీవనం సాగిస్తున్న పేద, బడుగులైన 26 కులాల పట్ల సానుభూతితో సహకరించాలని కోరారు.

# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**- రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతినబూనుదాం**

**- బడుగుల ఆశాజ్యోతి.. మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్**

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:

దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబేద్కర్ దిక్సూచి అంబేద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు



చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్యా దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సెమినార్‌లో ఎస్సీ,ఎస్టీ నాయకులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:




దేశ రాజధాని న్యూఢిల్లీలో బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. 135 బర్త్ యానివర్సరీ అండ్ ఏ జర్నీ ఆఫ్ 75 ఇయర్స్ ఆఫ్ కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా అనే అంశంపై సోమవారం న్యూఢిల్లీలోని భారత మండపం ఆడిటోరియంలో నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ కాస్ట్ ప్రోగ్రామ్ని ఏర్పాటు చేసిశారు. ఈ యొక్క కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 140 /2018నకు ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. దీంతో సింగరేణి తరపునుండి ఎస్సీ ఎస్టీ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు , సెంట్రల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బందెల విజేందర్, మొగిలిపాక రవి కుమార్, బ్రాంచ్ కమిటీ మెంబర్ చెరిపల్లి నాగరాజు, బ్రాంచ్ కమిటీ మెంబర్ కలిసి హాజరైనారు.

## అంబేద్కర్ ఆశయాలు గొప్పవి.... ఆకాశవాణి ప్రోగ్రాం హెడ్ శ్రీనివాసన్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:

పేద, దళిత, బహుజనుల కోసం అంబేద్కర్ పాటుపడ్డాడని, ఆయన ఆశయాలు చాలా గొప్పవని, రాజ్యాంగ నిర్మాతగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొత్తగూడెం ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం హెడ్ బైరి శ్రీనివాసన్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఆకాశవాణి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి కొలిపాక శంకరరావు, బాబు సింగ్, స్వామి, బొల్లవరపు ప్రసాద్, మద్దినాల కోటేశ్వరరావు, సుమన్, ఆర్ జే లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి విశ్వామిత్ర చౌహాన్‌ను అభినందించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతూ అందరినీ మొక్కలు నాటాలని గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తున్నటువంటి చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మూడు జయరామ్ నాయక్ తనయుడు, ప్రకృతి ప్రేమికుడు మూడు విశ్వామిత్ర చౌహాన్ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారిని అభినందించారు. కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ తో కలిసి కొత్తగూడెంలో అటవీ అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ కార్యాలయం ఆవరణంలో తైవాన్ మామిడి మొక్కను నాటి ఆ మహనీయునికి ఘనమైన నివాళులర్పించారు.

## బిఎంఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ భవనంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉట్ల గణేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జెబీసీసీఐ సిపిఆర్ఎంఎస్ఎన్ఈ, ట్రస్ట్ బోర్డు సభ్యులు పి. మాధవ నాయక్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక వివక్షలు, అణచివేతలు, అవమానాలను స్వయంగా అనుభవించి, పట్టుదలతో అవకాశం లేని చోట అవకాశాన్ని సృష్టించారు. ప్రపంచంలోనే ఉన్నతమైన చదువులు చదివి, భారతదేశంలో అంటరానితనాన్ని తొలగించేందుకు తన రక్తాన్ని చెమటగా మారుస్తూ, పెన్ను ద్వారా బానిసత్వపు సంకెళ్లను తెంచారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు శివ, మడేపల్లి మోహన్, ప్రవీణ్, ఇనుపనూరి నాగేశ్వరరావు, అల్లి ప్రకాష్, రాకేష్, నవీన్, సిద్దు శ్రీనివాస్, శంకర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:



కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, అంబేద్కర్ జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, క్రీడల కార్యదర్శి ఉప్పు అరుణ్, కోశాధికారి ఠి. చిన్నికృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి మాలోత్ ప్రసాద్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వ్యవహారాల ఇంచార్జ్ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గురు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను ఘనంగా సన్మానించడం జరిగింది. తదనంతరం సెంటి మేరీ స్కూల్ ముందు స్వచ్ఛభారత్ లో భాగంగా పారిశుద్ధ కార్మికులతో వీధులను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులకు ఆర్థిక సహాయం చేసి,పారిశుద్ధ్య కార్మికుల శ్రమకు వెలకట్టలేమని వారికి పాదాభివందనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్,మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్,కొత్తగూడెం కన్వీనర్ టి, నరేంద్రబాబు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మరియు మండల అధ్యక్షులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న చిన్ని

కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవానికి కమిటీ అధ్యక్షులు కాల్వ ప్రకాష్, కాల్వ భాస్కర్ , దాసరి నాగేశ్వరావు, ఆహ్వానం మేరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రనికి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పూల మల వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ ప్రపంచమే మెచ్చిన గొప్ప జ్ఞాని అని కుల మతాలకు అతీతంగా ప్రజలందరు ఆరాధించే వ్యక్తి అంబేద్కర్ అని, అలాంటి మహనీయుడు చూపిన మంచి మార్గాల్లో ప్రజలందరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, అజ్మీరా రాము,భట్టు అశోక్, బియ్యాని విజయ్ ,శేఖర్, సంకినేని రుద్ర,కాకటి సీతారాములు,సత్యం,రమేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.






# త్రివేణి ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సి ఆర్ ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, వై వి సురేష్, సౌజన్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ (సీనియర్స్) కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**జూలూరుపాడు, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

మండల కేంద్రం లోని ప్రెస్ క్లబ్ (సీనియర్స్)కార్యాలయంలో రాజ్యాంగ ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీ చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పాత్ర పోషించారని, సామాజిక న్యాయం మరియు వ్యక్తిగత హక్కుల సూత్రాలను పత్రంలో పొందుపరిచారని అన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక కార్యకర్త, ఆర్థికవేత్త, భారత రాజ్యాంగ ప్రధాత రూప శిల్పి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ కే జానీ,ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు తంబర్ల పుల్లారావు, సంయుక్త కార్యదర్శి కాళ్లూరు ప్రవీణ్ కుమార్ ,గౌరవ సలహాదారులు దిలీప్ కుమార్ ,కాశిమల్ల సురేష్ , కోశాధికారి ఎస్.కె బుడెన్ పాషా పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్పీ...

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**




పాల్వంచ మండలం నాగారంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఐతో కలిసి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త తాళ్లూరి హరిబాబు, గంగపురి శ్రీను,రాయల భాస్కర్, తోకల లింగయ్య (చందు ), గంగపురి దుర్గా, గంగపురి చంటి, సిద్దుల గణేష్, సిద్దుల సుధీర్, తోకల ప్రసాద్, దుర్గప్రసాద్, ప్రేమ్ కుమార్, రాజు, శ్రీకాంత్, కళ్యాణ్, సీత రాములు, దుర్గ, దుర్గారావు, సృజన్, , ఏసుబాబు, రాములు ,ధర్మసోత్ ఉపేందర్ నాయక్, రంజిత్, పవన్, వినయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష

## - రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొన్నెద వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్,కొత్తపల్లి సోమయ్య, కత్తి శ్రీను, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు,ఎస్కె చాంద్ పాషా, కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, పులి సత్యనారాయణ,బండి అంబేద్కర్, సందు ప్రభాకర్, కాపా శ్రీను, ఎస్.కె భాష, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్,మల్లికార్జున్, ప్రదీప్, ఆర్ శ్రీను, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి బట్టు దేవీలాల్ నాయక్, దర్మసోత్ ఉపేందర్, బట్టు వీరు నాయక్,మస్నా శ్రీనివాసరావు, ఎస్.కె షఫీ, బండి నాగరాజు, నందిగామ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు



# నేలకూలిన పిల్లర్‌ను మాస్ లైన్ బృందం పరిశీలన

## - అధికారుల పర్యవేక్షణ లోపం
## - కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే పిల్లర్ కూలింది
## - మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం

**ములకలపల్లి ప్రభాతవార్త :**



సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన పిల్లర్ కృంగి, కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం, వంతెన నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్, గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అన్నారు.సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ బృందం సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన కు క్రుంగి కూలిన పిల్లర్ ను పరిశీలించడం జరిగింది. పరిశీలించి ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ.సీతారామ ప్రాజెక్ట్ కాలువ ములకలపల్లి మండల పరిధిలో పూసుకుంట నుండి కమలాపురం పంప్ హౌస్ వైపుగా ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పాల్వంచ,ములకలపల్లి ప్రధాన రహదారి మార్గం మధ్య సీతారామ ప్రాజెక్ట్ కాలవ కు బయట నుండి వచ్చే వరద నీరు కాలవలో పడకుండా వంతెన నిర్మించి వంతెన నుండి వరద నీటిని బయటకు ప్రవహింప చేయటం కొరకు నిర్మించిన వంతెన పిల్లర్ క్రుంగి కూలిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు,గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం వలన ఏడాదికాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని,కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని.దీనికి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ విధమైన నాసిరకం పనులు చేయడానికి కారణమని,కొన్ని కోట్ల రూపాయలు గంగలో కలిసిపోయినాయని మండిపడ్డారు.నాసిరకం సిమెంటు ఇసుకతో భూమి క్రింద బేస్మెంట్ సరైన స్థితిలో నిర్మించకపోవడం వల్లే పిల్లర్ కృంగిపోవడానికి ప్రధాన కారణమని భూమికి కనీసం ఐదు మీటర్లు బేస్మెంట్ తో పిల్లర్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదని పిల్లర్ కుంగిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు,కాంట్రాక్టు గుత్తేదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మండిపడ్డారు.సీతారామ కాలువపై నిర్మించిన వంతెనను వానాకాలం రాకముందే మరల పునర్దించకపోతే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని,వెంటనే యుద్ధ ప్రతిపదికన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు పునర్నిర్మించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, మాస్ లైన్ పార్టీ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

అయ్యప్ప స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కంభంపాటి ప్రభు షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా మండల అయ్యప్ప స్వాముల భక్త బృందం ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త బృందం తో పాటు గ్రామస్తులు పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.



# వివక్ష లేని సమాజ నిర్మాణ సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**బోనకల్, ప్రభాతవార్త :**

నవభారత నిర్మాణంలో వివక్ష లేని సమ సమాజ స్థాపన ధ్యేయంగా విలువలతో కూడిన మానవ వనరుల అభివృద్దే ఆశయంగా ప్రజాస్వామిక లౌకిక గణతంత్ర రాజ్యాంగ రూపకల్పనలో తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కేఎల్ యూనివర్సిటీ ఆచార్యులు యంగల అమరయ్య అన్నారు, సోమవారం కలకోట బస్టాండ్ సెంటర్లో తోటపల్లి సాల్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరుల అభివృద్ధిలో విద్య కీలకము అన్నారు విద్యాభ్యాసం ద్వారా జ్ఞానముతో పాటు సమస్త కార్యములను సాధించవచ్చు అన్నారు, నేటి యువత పెడదారి పట్టకుండా అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన విద్యను అభ్యసించి కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలని గుర్తు చేశారు, రాజ్యాంగఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆనాటి పాలకులతో వివిధ సమావేశాలలో తన వాగ్దాటి వినిపించి ప్రత్యేకమైన హక్కులు సాధించిన ఘనత అంబేద్కర్ దన్నారు అటువంటి మహనీయుని జయంతిని ఘనంగా నిర్వహించడం మన బాధ్యతని గుర్తు చేశారు,మండల విద్యాధికారి డి పుల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం రచనలో అయన కృషి ఎనలేనిదన్నారు,లెక్చరర్ సుధాకర్ మాట్లాడుతూ తన కుటుంబం కంటే పిల్లలకంటే ప్రజాసేవలోనే అయన పాటుపడ్డారని అన్నారు



పిల్లలు ఆంగ్లంలో పట్టు సాధించాలన్నారు, బి ప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజు ప్రతి పౌరుడు అనుభవిస్తున్న విద్యా రాజకీయ రిజర్వేషన్ లు అయన బిక్షే అన్నారు,ఆంగ్లం లో అనర్గలముగా మాట్లాడిన చిన్నారులను పలువురు అభినందించారు, అనంతరం బస్టాండ్ లో అయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి మిఠాయిలు పంచారు,ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల విద్యాధికారి దామాల పుల్లయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపకులు బండి సుధాకర్, బండి ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు అబ్బూరి రాజ వేణు, గ్రామ పెద్దలు తోటపల్లి సాల్మన్, కొత్త బండ్ల పురుషోత్తం, యంగల సుందర్రావు, బందెల ముత్తయ్య, సుంకర యేసు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**- గర్వించ దగ్గ గొప్ప నాయకులు బాబు జగ్జీవన్ రామ్**

**- రాపల్లిలో ఘనంగా జయంతి, విగ్రహావిష్కరణ వేడుకలు**

**బోనకల్, ప్రభాతవార్త :**

రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ వేడుకలను మండలంలోని రాపల్లి గ్రామంలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అఫీసర్స్ సెంట్రల్ ఆసోసియేషన్ ఏలూరి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ నంద్రు గోపి, ఎస్ఐ కండగడ్ల మధుబాబు, ఏనుగు గాంధీలు విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ కు రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారన్నారు. సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తులు బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్లని అని కొనియాడారు. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లు భారత దేశానికి చెందిన గొప్ప నాయకులని,వారి ఆలోచనలు ఎలప్పుడూ దేశం ముందుకు సాగడానికి సహాయపడ్డాయని వారు ఈ సందర్భంగా



అన్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోని తల్లిదండ్రులకు, ఊరికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, నల్లమల్ల నాగేశ్వరరావు, సాధినేని సీతారామక్రిష్ణ, మోదుగు శివకృష్ణ, మోదుగు రాంబాబు, మోదుగు తిరుపతిరావు, బాలమతి, అచ్చారావు, తోట చలపతిరావు, తోట లింగయ్య, గంగదేవుల నరసింహ, పెనుగగొండ కృష్ణయ్య, చల్లా బాబు తదిదరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివి

**- ప్రతీ ఒక్కరికీ మార్గదర్శి, దిక్సూచీ డాక్టర్ బీఆర్**

**- బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు పండుగ వాతావరణంలో నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం అసెంబ్లీ, పాల్వంచ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు పూలమాల వేసి నివాళులర్పించినారు, పట్టణ కమిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను కొనియాడారు. తర్వాత వారు ఆర్డిఓ లైన్ లో బిజెపి పథకా విష్కరణ చేసి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావడానికి గల ఆవశ్యకతను వారు కార్యకర్తలకు వివరించి చెప్పడం జరిగింది. కేటీపీఎస్ కాలనీలో ఆరవ దశ ఆర్టిజన్ కార్మికుల రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని



సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ నాయకులు గంధం ప్రసాద్, ఎడ్లపల్లి శ్రీనివాస్, సీతారామ్ నాయక్, దున్న పోతుల రాజు, కాల్వ ప్రసాద్, పాషా, యువమోర్చ వంశీ, రంజిత్ కుమార్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

## వైరా మండలంలో తడిచిన ధాన్యం

**- ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

**- తేమ శాతం రైతుల పాలిట శాపం**

**వైరారూరల్, ఏప్రిల్13,ప్రభాతవార్త:**

వైరా మండలంలో కురిసిన అకాల వర్షం రైతులను నట్టేట ముంచింది. చేతికొచ్చిన ధాన్యం రాశులు తడిచిపోయి కోతకు వచ్చిన వరి పొలం క్రింద పడింది. దీంతో రైతు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఎప్పుడు ఏ సమయంలో రైతు పంట చేతికొచ్చిన ఏదో ఒక రూపంలో రైతుకు నష్టం జరుగుతూనే ఉంది. అకాల వర్షానికి వచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతు పడిన కష్టాలు చెప్పలేనివి. ఆరబోసిన ధాన్యం రాశులపై పరదాలు కప్పి కాపాడుకునేందుకు కుటుంబం మొత్తం కష్టపడ్డ కూడా కొన్నిచోట్ల రైతులు కష్టాన్ని కూడా ఫలితం దక్కకుండా ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతు కన్నీటి పర్యంతమవుతున్నారు. మండలంలోని దాచాపురం, గరికపాడు, అష్ణగుర్తి పలు గ్రామాల్లో ధాన్యం రాశులు తడిచిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తేమశాతం పేరుతో ధాన్యం కొనుగోలు చేయకుండా ఉంటుంటే కొంతమందికి గన్ని బ్యాగులు అందించకుండా ఉండటం కూడా జరిగింది. ధాన్యం తడవడంలో అధికారులు నిర్లక్ష్యం అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం రాశులు వద్ద పడికాపులు కాచిన రైతు మాకు గన్ని బ్యాగులు ఇవ్వండని మొరపెట్టుకున్న కూడా కనికరించిన పరిస్థితి. గన్ని బ్యాగులు సరిపడా లేకపోవడం రైతులకు అందించకపోవడం వలన ఆరబోసిన ధాన్యం తడిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోతకొచ్చిన వరి పూర్తిగా నేలకొరిగింది. రైతు బాధ చెప్పలేని రోదనగా మారింది. అధికారులు సమయానికి రైతులకు గన్ని బ్యాగులు అందించి ఉంటే కొంతవరకైనా వచ్చిన ధాన్యాన్ని కాపాడుకునేవారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి గన్ని బ్యాగులు అందించాలని రైతులు కోరుతున్నారు.




## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మధిర ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ లు, మున్సిపల్ కార్యాలయంలో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, యుటిఎఫ్, పిటిఆర్టియు యూనియన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కమిటీ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు.. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అయిలూరి సత్యనారాయణ రెడ్డి, దుంప వెంకటేశ్వర రెడ్డి, తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బానావత్ వెంకట్ రమణ, ఆదూరి శ్రీనివాస్, బోడెపూడి గోపి, షేక్ ఫయాజ్, షేక్ జహంగీర్, బిట్రా ఉద్దండయ్య, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, పత్తేపరపు సంగయ్య, బాలు నాయక్, మొండితోక సుధాకర్, యన్నం కోటేశ్వరరావు గౌసుద్దీన్, జింకల కోటేశ్వరరావు, నకిరికంటి గోవింద్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేగ్కర్ విగ్రహహం వద్ద నివాళులు అర్పించిన జర్నలిస్టులు

**వైరా,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వైరాలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పలువురు జర్నలిస్టులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూతకాని ప్రేమ్‌చంద్, పులి కృష్ణార్జున్‌రావు, ఏపూరి రాజారావు, ఆదూరి ప్రేమ్, ఆది శ్రీకాంత్, సత్తెనపల్లి లక్ష్మాచారి, మహేష్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకసురుల చేతిలో ఎన్ ఎస్ పి భూములు

-ఇసుక అక్రమ రవాణాకు అధికారుల అండదండలు

-ఆత్మహత్యే శరణ్యం అంటున్నా రైతులు

-ఎన్ ఎస్ పి అధికారుల నిర్లక్ష్యానికి భూములు కోల్పోతున్న రైతులు

ముదిగొండ ప్రభాతవార్త :



ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టంగా చెబుతున్నప్పటికీ ఇసుక అక్రమ రవాణా రోజుకు ఎక్కువవుతుంది కానీ తగ్గటం లేదు. దీనికి కారణం ఇసుక అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే వారికి మద్దతుగా నిలవటం అనేది స్పష్టంగా కనపడుతుంది. వీటిని అలుసుగా తీసుకొని ముదిగొండ మండలంలోని పెద్దమండవ గ్రామంలో ఇసుకాసురులు అక్రమ రవాణా కోసం పది మంది వ్యక్తులను ఒక టీం గా ఏర్పరిచి ఇసుక అక్రమ రవాణా కు గ్రామ ప్రజల నుండి మండల అధికారుల నుండి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ పదిమంది చూసుకోవాల్సి ఉంటుంది. విచిత్రం ఏమిటంటే అక్రమంగా ఇసుక రవాణా చేయాలంటే పెద్దమండవ మున్నేరు వాగులో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందంట చుట్టుపక్కల ఊర్లవారు వారి అవసరాల కోసం మున్నేరు వాగులోకి వెళితే ఈ పది మంది సభ్యులు యొక్క అనుమతి తప్పనిసరిగా ఉండాల్సిందేనని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఇలా అక్రమ ఇసుక రవాణా పెద్దమండవ గ్రామంలో మూడు పువ్వులు ఆరుకాయలుగా నిరంతరం అంతరాయం లేకుండా నడుస్తుండగా ఇసుకాసురులు ఇంకొక అడుగు ముందుకేసి అధికారుల అండదండలతో ఎన్ ఎస్ పి. కాలవను పూడ్చి సొంతంగా మట్టి తోలుకొని ఇసుక అక్రమ రవాణా సులువు తరం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. వీటిని అడ్డుకోమని ఎన్ ఎస్ పి. కాలువకు భూములు ఇచ్చిన రైతులు మండల తాసిల్దార్ మరియు ఎన్ ఎస్ పి. ఏఈ కి ఫిర్యాదు చేయగా తప్పుడు సమాచారంతో అధికారులను ఇసుక అక్రమ దారులు తప్పుదారి పట్టించారు. పెద్దమండవ గ్రామంలో సుమారుగా 200 ట్రాక్టర్లు రోజు ఇసుక అక్రమ రవాణా చేవడుతున్నారు. ఈ ట్రాక్టర్లు అన్ని ఒకే రోడ్డుమీద ఎదురు ఎదురుగా ట్రాక్టర్లు రావడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని భావించిన ఇసుకాసురులు సులభతరం కోసం ఇప్పుడు రోడ్డు పోయడం కోసం ప్రయత్నిస్తున్న వట్టి భూములు 1960 దాకా ఈ భూములు పట్టా భూములు వీటిని రైతులు సాగు చేస్తున్నారు. 1970లో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం అప్పటి ప్రభుత్వం కొంతమంది రైతులను ఒప్పించి కొంత భూమిని సేకరించి లిఫ్ట్ ఇరిగేషన్ కాలవ కోసం ఉపయోగించింది. కాలక్రమీపంగా కాలువ నిరుపయోగంగా ఉండడంతో భూములు ఇచ్చిన రైతులే ఆ కాలవని కలుపుకొని వ్యవసాయం చేస్తున్నారు. భవిష్యత్తులో ఎప్పుడైనా మళ్లీ రైతులకు ఉపయోగపడితే మళ్లీ ఇస్తామని మంచి మనసుతో రైతులు చెబుతుండగా ఎన్ఎస్పి అధికారులు వచ్చి నాలుగు కిలోమీటర్లు ఉన్న కాలువను పది మీటర్లు మాత్రమే కొలతలు పెట్టి ఇసుక అక్రమార్కులకు అణువుగా అంటే ఇసుక ట్రాక్టర్లకు రోడ్డు సరిపోయే విధంగా ఇది మా ఎన్ఎస్పి భూమి అని మార్కింగ్ పెట్టిపోవడం ఇప్పుడు పలు అనుమానాలకు దారితీస్తుంది. ఎన్ఎస్పిడిఈ మీద ఇప్పటికే చాలామంది రైతులు ఫిర్యాదు చేసి ఉన్నారు. రైతులు కాలువ కోసం ఇచ్చిన భూములలో ఇసుకాసురులు తమ స్వలాభం కోసం రోడ్డు వేస్తుంటే ఎన్ఎస్పి అధికారులకు కనపడటలేదా అని గ్రామ ప్రజలు అడుగుతున్నారు. వీటిలో విశేషమేమిటంటే రెండు వందల ఇసుక ట్రాక్టర్లకు గాను ఒక్కొక్క ఇసుక ట్రాక్టర్ యజమాని 2000 చొప్పున ఈ దారి కోసం వెచ్చించినట్టు సమాచారం మొత్తం ఈ దారి పూర్తి కావటనికి సహకరించిన అధికారులకు రెండు లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్టుగా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల పని తీరు చూస్తుంటే ఈ ఆరోపణలు నిజమేనన్నట్టుగా ఉందని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇసుక కమ రవాణాను అరికట్టాల్సిన అధికారులే వారితో చేతులు కలిపి అమాయకులైన రైతుల భూములు ఎన్ ఎస్ పి భూములలో రోడ్డు పోస్తుంటే చూసి చూడనట్టు వ్యవహరించడం వారి ఉదాసీనతకు అద్దం పట్టినట్టు కనపడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెద్దమండవ గ్రామంలో ఏర్పాటు అయినా పదిమంది సభ్యుల మీద ఇసుక అక్రమం రవాణా పైన ఉక్కు పాదం మోపి చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆత్మహత్య కైనా వెనకాడ బొమ్మని రైతులు హెచ్చరిస్తున్నారు.



## శ్రీ అభయాంజనేయ నూతన ఆలయ ప్రతిష్టకు తేదీ ఖరారు

-ఈ నెల30న ముహూర్తం పెట్టిన ఇంద్రగంటి

-యాగశాలల ఏర్పాటుకు భూమి పూజ చేసిన పురోహితులు



చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో శ్రీ అభాంజనేయ నూతన ఆలయంను సుమారు రూ.50 లక్షల పైగా వ్యయంతో ఆలయాన్ని నిర్మించి తుది మెరుగులు దిద్దుకొని ఆలయా పనులు దాదాపు పూర్తి చేసుకుని ప్రతిష్టకు సిద్ధంగా ఉన్న నూతన ఆలయాన్ని ఆలయ కమిటీ. సభ్యులు, గ్రామ ప్రజలకు అనుగుణంగా వేద పండితులు ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం చే ఈనెల 30న నూతన ఆలయాన్ని ప్రారంభించు టకు ముహూర్తం ఖరారు చేయగా పూజా కార్య క్రమాలు చేసేందుకు యాగశాలలను ఏర్పాటు చేసేందుకు సోమవారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో



అత్యంత పేరుగాంచిన పురోహితులు ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయ పనులను ప్రారంభించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యి ఈ నెల 30న నూతన ఆలయ ప్రతిష్ట, బుధుస్తంభం విగ్రహ, ప్రతిష్ట కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆధ్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్పై ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, లాల్ బాబు, ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:



అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీసంక్షేమ శాఖ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బీఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి ఆరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపరింటెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పురి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ర రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొప్పర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.




## వార్త ఎఫెక్ట్

కదిలిన అధికార యంత్రాంగం

సంవత్సరం నుంచి సమస్య ఒక్కరోజులో సమస్యను పరిష్కరించిన అధికారులు...!

వార్త పత్రికకి అభినందనలు తెలిపిన స్థానికులు

మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తులు



వైరా, ఏప్రిల్13, ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో రాజశేఖర్‌నగర్ సమీపంలో వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు పైన వార్తా పత్రికలో వ్రాసిన కథనానికి మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేపట్టారు. నీటి వృధాగాను నివారించారు. పట్టణ పరిధిలోని రాజశేఖర్‌నగర్‌కి వెళ్లే రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ భారీగా లీకేజి అవుతున్నట్లు గత రెండు రోజుల క్రితం వార్త పత్రికలో కథనం రావడంతో కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. వెంటనే రంగంలోకి దిగి మరమ్మత్తులు చేపట్టారు. దీంతో గత సంవత్సరం నుంచి వృధాగా పారుతున్న నీటికి అడ్డుకట్ట వేసి పైప్‌లైన్‌ను సరిచేశారు. నీటి వృధా కారణంగా డ్రైన్‌లు నిండిరోడ్లపైకి రావడం వలన స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక నుంచి అలాంటి సమస్యలు స్థానికులకు ఎదురుపడకుండా వార్తా పత్రిక వ్రాసిన కథనానికి మిషన్ భగీరథ సూపర్‌వైజర్ దాసరి శ్రీనివాసరావు, వారి సిబ్బంది స్పందించి మరమ్మత్తులు చేశారు. స్థానికులు వార్తా పత్రికకి హర్షం వ్యక్తం చేశారు.

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు బాబా సాహెబ్ అంబేద్కర్

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**రఘునాథపాలెం ఏప్రిల్ 14 ప్రభాత వార్త**

అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### జనసేన ఆధ్వర్యంలో

అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు స్రవంత్ ఖన్నా సోషల్ మీడియా కన్వీనర్ మణికంఠ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫయాజ్ నగర కమిటీ సభ్యుడు వరప్రసాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామం నందు సాయికుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుత్తా రవి, మాజీ సర్పంచ్ ప్రదీప్, వెంకటేశ్వర్లు, మెంటం రామారావు, మాజీ ఆత్మ చైర్మన్ లక్షణ్ నాయక్, నాయకులు మందా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు,.

### ఖమ్మం లీగల్ :

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోశడాక్టర్ అంబేద్కర్ 134 వ జయంతిని బార్ అసోసియేషన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా డి. రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కె. దీప, బి. నాగ లక్షి ్మ, బార్ కౌన్సిల్ కొల్లి సత్యనారాయణ, కార్యదర్శి గద్దల్ దిలిప్ కుమార్, కార్యవర్గం వివిద న్యాయవాద సంఘాలు ఐ లు, ఐ ఏ ఎల్, టిడిపి, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ న్యాయవాదులు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయనతో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వర్ రావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరితో పాటు టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఎంపీ ఆఫీసు ఇంచార్జి కొప్పుల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఖమ్మం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు , పి. శ్రీనివాస రెడ్డి, శ్రీజ లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 14, ప్రభాత వార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ప్రియదర్శిని కళాశాల అధ్యాపకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ , అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ,వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

### అంబేద్కర్, జార్జి రెడ్డికు పి డి ఎస్ యు ఘన నివాళి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జార్జి రెడ్డి జయంతి సందర్భంగా టిడి ఎస్ యు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పి ంచడం జరిగింది. పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఎస్టి బాయ్స్ హాస్టల్లో, జడ్పీ సెంటర్ లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులర్పించడం జరిగింది.. ఈ సందర్భంగాపిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి .మస్తాన్ మాట్లాడారు. కార్యక్రమంలో . భాను సాగర్ గోపి మహేష్ రాజేష్ గాంధీ మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు

### సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన

**ఖమ్మం, ఏప్రిల్ 14 , ప్రభాత వార్త :**

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్ధతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఖిస్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ఖి (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో 55 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, కాగా వీటిలో




కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 2018 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్‌ఏ 2002 చట్టాన్ని ఉల్లంఘించటమేనని అటువంటి అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం వెల్లుబుచ్చారు. ఖిభూ భారతిఖి చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## వక్ఫ్ చట్ట సవరణ భారత రాజ్యాంగంపై దాడి ..!

### వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

### ధర్నా కార్యక్రమంలో వక్తల డిమాండ్

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

వక్ఫ్ సవరణ చట్టం కేవలం మైనార్టీల పై దాడి మాత్రమే కాదు!!!, ఇది భారత రాజ్యాంగం పైనదాడి వంటిదని పలువురు వక్తలు పేర్కొన్నారు . ఇటీవల పార్లమెంటులో వాక్కు సవరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన నాటినుండి దానికి వ్యతిరేకంగా ముస్లిం మైనారిటీలతో పాటు బిజెపి ఇతర దాదాపు అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. ఈ చట్ట సవరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే . అందులో భాగంగానే సోమవారం ఖమ్మంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ నాయకులు , ముస్లిం మైనారిటీ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయ కోవిదులు మహమ్మద్ అసద్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగేందర్ తదితర నేతలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంలో వక్ఫ్ చట్టానికి ఇచ్చిన స్వేచ్ఛను హరించి వేస్తూ నూతన సవరణలు చేసిందని ఆరోపించారు . రాజ్యాంగ వ్యతిరేకమైన ఈ వక్ఫ్ సవరణ చట్టం ను వెంటనే ఉప సంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో వక్ఫ్ సవరణ చట్టం బిల్లు లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ , విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జమాతే ఇస్లామీ హింద్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రైతుల చట్టాలను ఏ విధంగా రద్దు చేశా రో , అదేవిధంగా ఈ వక్ఫ్ చట్టాన్ని కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు మహమ్మద్ సలాం మాట్లాడుతూ వక్ఫ్ చటా ్టన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగరంలోని అన్ని మసీదుల బాధ్యులు , ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా సభ్యులు, పార్టీల నాయకులు, ముస్లిం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడంపట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం

### పి. డి. ఎస్. యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, లక్ష్మణ్

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

జీనా హైతో మర్నా సీఖో, కదం కదం పర్ లడ్ నా సీఖో" అంటూ నినదించి, శాస్త్రీయ భావజాలంతో మతోన్మాద చీకటిని తొలగించడానికి నిప్పురవ్వగా వెలిగిన జార్జిరెడ్డి విద్యార్థుల స్ఫూర్తి కెరటంలా నిలిచారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ జిల్లా అధ్యక్షులు లక్ష ్మణ్ లు అన్నారు. రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జార్జ్ రెడ్డి ఫోటో కు పి డి ఎస్ యూ జిల్లా నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వొంగూరి వెంకటేష్, తిప్పరపు లక్ష ్మణ్ లు మాట్లాడుతూ... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 14, 1972న 32కత్తి పోటులతో మతోన్మాద చేతిలో జార్జ్ రెడ్డి అమరులై నేటికి 53ఏళ్ల గడుస్తున్నా జార్జి ఇంకా మన మధ్య సజీవ జ్ఞాపకంగా, విప్లవశక్తిగా జీవిస్తున్నాడన్నారు.. ఈ కార్యక్రమం లో ఖమ్మం డివిజన్ కార్యదర్శి పృథ్వీ, డివిజన్ నాయకులు కార్తీక్, చంద్రశేఖర్, నాసిర్, ప్రణవ్, లక్ష ్మణ్, నరేందర్, ని ఖిల్, కే. చరణ్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**- ఘనంగా డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు**



కరకగూడెం,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ మేధావి,నవభారత నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలిగా అణగారిన పేద,బడుగు,బలహీన వర్గాల క్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.అత్యంత మేధోసంపతితో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.అణగారిన వర్గాల కోసం జీవితాంతం పరితపించి వారి జీవితాల్లో సామాజిక విప్లవ స్ఫూర్తి నింపిన ప్రదాత అంబేద్కర్ అని పేర్కొన్నారు.స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్షతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు షేక్ రఫీ, బరపటి వెంకన్న, చందా నాగేశ్వరరావు, ఒగలబోయిన శ్రీను, పూజారి వెంకన్న, కొమరం వెంకటేశ్వర్లు, బిలపాటి సంపత్ తోలేం కృష్ణ గాంధర్ల రామనాథం పోలేబోయిన చంద్రావు ,మహిళ నాయకురాలు అశ్రపునిసా, తదితరులు పాల్గొన్నారు.

# భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**- మణుగూరులో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుక**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 14 :



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని మణుగూరులో సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నిరాజకీయపార్టీలు కులాలు, మతాలకు అతీతంగా అందరూ కలిసి ఒకే వేదికపై నిలిచి అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్షాబస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాడి ప్రజలందరికీ ఓటుహక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ సొంతమన్నారు. ప్రపంచ మేధావి అని కీర్తించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు కృషిచేస్తుందని, రాజ్యాంగం ప్రకారమే ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని, ప్రపంచంలోని ప్రతివ్యక్తి అంబేద్కర్ సూచించిన సన్మార్గంలో నడవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. మణుగూరులో అంబేద్కర్ జయంతిని ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అంబేద్కర్‌కు సంబంధించిన కార్యక్రమాలలో స్వచ్చందంగా ప్రతిఒక్కరు పాల్గొనాలన్నారు. అందరూ స్వేచ్ఛగా తిరిగే హక్కును ప్రసాధించిన మహనీయులు, భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని మాలమహానడు సంఘం అధ్యక్షులు వేర్పుల నరేష్ అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి జయంతి వేడుకల నిర్వాహణలో తాము పాల్పంచుకోవడం అదృష్టమన్నారు.



అనంతరం మాలమహానడు కమిటీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ పి.మనెమ్మను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు కమిటీ ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకట్, వేర్పుల సురేష్, వేమూరి రవి, తోట ప్రసాద్, పప్పుల ప్రసాద్, ముల్క నరేష్, మద్దెల భద్రయ్య, ఉల్లోజు బాబు, బూరుగల సంజీవరావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య, అంబేద్కర్‌సేవాసమితి గౌరవఅధ్యక్షులు వేర్పుల రవికుమార్, గౌరవసలహాదారుడు దామల్ల వెంకన్న, కోఆర్డినేటర్ బేతం కిరణ్, భద్రాచలం మాలమహానాడు నాయకులు చెట్టి జశ్వంత్, మణుగూరు ఏరియా సీఎంవోఏఐ వైస్ ప్రెసిడెంట్ జి.కల్యాణ్, ఏడీఈ ఉమారావు, పలుపార్టీలు, అసోసియేషన్లు, కులసంఘాల నాయకులు పొడియం బాలరాజు, పున్నం బిక్షపతి, చిర్రా సరస్వతి, బద్దం శ్రీనివాసరెడ్డి, నల్లగట్ల సత్యప్రకాష్, పిండిగ వెంకట్, మార్తి శ్రీనివాసరావు, షాబీర్‌పాషా, అమీనుద్ధీన్, పప్పుల జాన్, పోలెబోయిన అనిల్‌కుమార్, రుద్ర నాగరాజు, మిట్టపల్లి శ్యామ్, కురి నాగేశ్వరరావు, యాదగిరిగౌడ్, కుంటా లక్ష్మణ్, ఆవుల నర్సింహారావు, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, మున్నా లక్ష్మికుమారి, పాకా వెంకటేశ్వర్లు, కొమ్ము హుస్సేన్, బోయిళ్ల వెంకటేశ్వర్లు, రావుపల్లి రాంమూర్తి, ఆలెం కోటి, గాండ్ల సురేష్, వెలగపల్లి జాన్, రాయలింగు, వలసాల వెంకటరామారావు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కరకగూడెం ఎస్సైగా పీ.వీ.ఎన్ రావు బాధ్యతలు స్వీకరణ

కరకగూడెం, ప్రభాతవార్త:

కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా పి.వి. నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న ఏ.రాజేందర్ బదిలీపై టేకులపల్లి వెళ్లడంతో ఆ స్థానంలో నాగేశ్వరరావును నియమించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కి సిబ్బంది అభినందనలు తెలిపారు.






# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**- పూజ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే**

అశ్వాపురం, ప్రభాతవార్త,ఏప్రిల్ 14:



మండల పరిధిలోని బట్టిలగుంపు పంచాయితీ లోని బట్టామల్లయ్య గుంపులో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాధలు స్వీకరించి న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం**

పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 14:



రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, పౌరులు ఘనంగా నిర్వహించారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం నివాళులర్పించారు. ప్రపంచ మేధావి,నవభారత నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలిగా అణగారిన పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రపంచంలోని పలు దేశాల రాజ్యాంగాలను చదివి అత్యంత మేధోసంపతితో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు.అణగారిన వర్గాల కోసం జీవితాంతం పరితపించి వారి జీవితాల్లో సామాజిక విప్లవ స్ఫూర్తి నింపిన ప్రదాత అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు,మతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ జీవనం గడపాలని ఆశించి భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని ఆకాంక్షతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయలని అయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పలు ప్రభుత్వ కార్యాలయంలో సంబంధిత అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలు పార్టీలకు సంబంధించిన మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు ప్రజా,కుల సంఘాల నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి: మాల మహానాడు

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ పండగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జి పండగ ప్రసాదు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సమసమాజ స్థాపకుడు, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావని కొనియాడారు. అంబేద్కర్ అడుగుజాడలలో నడుస్తూ, సమాజంలో అసమానతలను పారదోరాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మాల మహానాడు ప్రతి ఒక్క సభ్యుడు అంబేద్కర్ అడుగుజాడలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి మంచాల జాన్ బాబు, గౌరవ అధ్యక్షులు తమిదల బిక్షం, ఉపాధ్యక్షులు బిసా రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డి శ్రీనివాస్, సభ్యులు ఆంబోజు వెంకట్, బండి సుధాకర్, కల్లోజు శ్రీను, బియ్యని



స్వామి దాస్, బియ్యని గోపాల్, అఫ్జల్,తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, సిలివేరి సత్యనారాయణ, జాఫర్, జెకె శ్రీను, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, హరికృష్ణ తదితరులున్నారు.

## అంటరాని, అణగారిన ప్రజలకు ఆశా కిరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - బనాతి మోజేష్

**ఇల్లందు, అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

అంటరాని వారికి అణగారిన ప్రజలకు ఆశా కిరణంగా తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశం గర్వించదగ్గ గొప్ప ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్ అన్నారు. ఇల్లందు పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ కూలీల అడ్డ వద్ద సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన రాష్ట్ర సమితి కార్యదర్శి బనాతి మోజేష్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంటరాని ఒక మహర్ కుటుంబంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారని అతని తండ్రి రాంజీ బ్రిటిష్ సైన్యంలో సుబేదార్ గా పనిచేసేవాడని ఆయన అన్నారు. ఆనాటి కాలంలో అగ్రవర్ణాల వారు చాందస బ్రాహ్మణవాదులు, జమీందారులు భూస్వాములు అంటరాని వారిని ఊరికి దూరంగా ఉంచేవారని అంటరాని వారి కుటుంబాల పిల్లలను చదువుకోడానికి వీలు లేకుండా ఇక్కట్లకు ఇబ్బందులకు గురి చేసేవారని తెలిపారు. స్త్రీలకు చదువు అవసరమే లేదని కరుడుగట్టిన చాందస బ్రాహ్మణవాదులు అడ్డుకుని అనేక అవమానాలకు గురిచేసే వారి అని మోజేష్ పేర్కొన్నారు. జమీందారుల



భూస్వాముల కుట్రలకు కుతంత్రాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కుటుంబం నా న చిత్రహింసలకు అవమానాలకు గురయ్యేదని అన్నారు. అంటరాని వారి కుటుంబంలో పుట్టిన బిఆర్ అంబేద్కర్ ను చదవనీయకుండా పాఠశాలకు పోకుండా అడ్డగించే వారిని, బజార్లో వెళ్తున్న అంబేద్కర్ కు బురద పూసే వారిని కింద పడేసే వారిని, కొట్టేవారని తెలిపారు. వారి ఆగడాలను సహనంతో ఓపికతో అడ్డుకునేవాడని, ఎదిరించేవాడని తెలిపారు. అంబేద్కర్ తెలివితేటలకు మెచ్చుకొని బరోడా రాజు విదేశాల్లో చదువుకోడానికి అంబేద్కర్ కు ఆర్థిక సాయం చేసి మంచి ఉద్యోగం ఇచ్చాడని అని తెలిపారు. సూద్ర కులానికి చెందిన వాడని కింది ఉద్యోగస్తులు అవమానాలకు గురి చేసే అని అతని పై,కింది ఉద్యోగస్తులు పెట్టే బాధలు తట్టుకోలేక ఉద్యోగానికి సైతం రాజీనామా చేశాడని తెలిపారు. ఎన్నో అవమానాలకు,గురి అయినప్పటికీ చదువుకునే హక్కు అందరికీ ఉందని వాదించేవాడని, స్త్రీలకు చదువు అవసరమని పోరాడే వాడిని తెలిపారు. తను చదువుకునే పాఠశాలలో మంచినీళ్లను తాగనిచ్చేవారు కాదని, కుండలు మంచినీళ్లకు ఉండను ముట్టుకుంటే మరొక కుండను మార్చేవారని మార్చిన కుండను కోపంతో మార్చిన ప్రతి కుండను పగలకొట్టేవాడని అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు అందరికీ ఒకటే ఏర్పాటు చేశాడని తెలిపారు. కుండలో నీళ్లను ఒక గరిటతో పోస్తే అంబేద్కర్ దోశల్లో పట్టుకుని తాగేవాడని తెలిపారు. చెరువు, బావి నీరును ముట్టుకోనిచ్చే వారు కాదని, స్త్రీ పురుషులను బడికి ఇచ్చేవారు కాదని అన్నారు. బ్రాహ్మణ చాందసవాదుల అగ్రకులాల జమీందారుల, బ్రిటీష్ పోలీసులు పెట్టె ఇబ్బందులను ఎదిరించి పోరాడి, దేశం ముఖ్య నేతల కంటే ముందు వరుసలో ఉండి స్వతంత్ర పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి న్యాయశాఖ మంత్రిగా సేవలందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి టి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన జీవితం గురించి ఆయన చేసిన దేశ సేవ గురించి తెలుసుకొని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని బనాతి మోజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బి సీ పోరాట రాష్ట్ర కార్యదర్శి ఎలిమిశెట్టి వీరన్న, దేవ్ల, చారి కంబాల శ్రీనివాసరావు, దాస్యం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఇల్లందు ఏరియాలో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్య అతిధి ఏరియా జి.యం వి.కృష్ణయ్య, విశిష్ట అతిధి కోరం కనకయ్య యం.ల్.ఏ పాల్గొనారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని కేక్ ని కట్ చేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం లోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానిత్తనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి మరియు రాజ్యాంగ శిల్పి అని, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ(డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరని. న్యాయ సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, ఆయన మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశరని, తరువాత భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. అనంతరం




డా.బి.ఆర్.అంబేద్కర్ను స్మరిస్తూ నృత్యరూపకాలు, వ్యాస రచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, కోయగూడెం పి.ఓ. గోవిందా రావు, జె.కె.ఓ.సీపి.ఓ. కృష్ణ మోహన్, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజియం. సివిల్ రవికుమార్,అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు,ఎస్టి లైసెన్ ఆఫీసర్ యు.బ్రహ్మం, ఎస్సీ లైసెన్ ఆఫీసర్ కే శ్రీనివాస్, బిసి లేజర్ ఆఫీసర్ జి నాగ శేషు, ఎస్టి ఏరియా ప్రెసిడెంట్ బి. ప్రభాకర్, ఎస్సీఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు బి. రామారావు, వి కిషన్, ,ఎల్.ఈర్య , అధికారులు, ఉద్యోగులు పాల్గొనారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

### - గొప్ప రాజ్యాంగ వ్యవస్థాపకుడు అంబేద్కర్: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప రాజ్యాంగ వ్యవస్థాపకుడు అని అన్నారు. చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడని, అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూల కూర్చోబెట్టారని, ఆయన దళితులపై అంటారానితనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. స్వాతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని, అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డీఎస్సీ (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించరన్నారు. అంబేద్కర్ న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారని, అనంతరం భారత దేశ స్వాతంత్రం పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక, రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - ఎస్సై ఎం.రాజమోళి

**గుండాల ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండలంలోని యువత క్రీడలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుండాల ఎస్సై ఎం రాజమోళి అన్నారు. సోమవారం మండలం పరిధిలోని దామరతోగు గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్ ను అందించారు. అనంతరం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి అలవాట్లను అలవర్చుకొని గొప్పగా జీవించాలని అన్నారు. నేటి సమాజంలో విద్యతోపాటు క్రీడలలో సైతం రానించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారని వారు ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. క్రీడలలో రాణించడం ద్వారా మంచి ఉద్యోగాలు సాధించవచ్చు అని తద్వారా జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

దమ్మపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను దమ్మపేట మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జారె పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన రాసిన రాజా  ్యంగం మన దేశానికి ఒక దిశానిర్దేశం అయిందన్నారు. ఆయన కలలు కన్న సమాజాన్ని నిర్మించడమే మనందరి లక్ష్యం అన్నారు.

### సిఐటియు ఆధ్వర్యంలో:

మండల పరిధిలోని గండుగులపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకురాలు కృష్ణవేణి మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సాంఘిక హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, భాగ్యమ్మ, ఆమని, సహదేవ్ తదితరులు



పాల్గొన్నారు.

### సిపిఎం ఆధ్వర్యంలో:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతిని సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మందలపల్లిలో గల అంబేద్కర్ విగ్రహానికి మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మినారాయణలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.






## ఘనంగా అంబేద్కర్ జయంతి

దమ్మపేట,ఏజెన్సీ,ఏప్రిల్ 13, ప్రభాతవార్త ;



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను మండల పరిధిలోని చినగొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం,మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అవిశ్రాంత పోరాటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ఇందిరమ్మ కమిటి సభ్యులు,నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

### - పేటలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలోని రింగ్‌రోడ్‌సెంటర్‌లో, అంబేద్కర్ నగర్‌లో, పేటమాలపల్లి ప్రాంతాల్లో భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జారె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. అదే విధంగా జై అంబేద్కర్ నినాదాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలు, ప్రాధమిక హక్కులు వినియోగించుకొని సమాజంలో పేదవారు గౌరవప్రధంగా బ్రతక గలుగుతున్నారని అన్నారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ద్విచక్రవాహన ర్యాలీ జై భీమ్ నినాదాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళవారిగూడెంలో అంబేద్కర్ జయంతి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మామిళ్ళవారి గూడెం పంచాయతీలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, భారత స్వాతంత్ర్య పోరులో అంబేద్కర్ కృషి ఎంతో ఉందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగా రిజర్వేషన్ ఫలాలు అందరికి దక్కాయని కొనియాడారు. ఓబిసి అధ క్షులు ఉప్పల రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగలదేవి కనకం, తుట్టి మహేష్, రామినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో అగ్నిమాపక వారోత్సవాలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ఫైర్ స్టేషన్ వద్ద సోమవారం అగ్నిమాపక వారోత్స వాల కార్యక్రమం నిర్వహించారు. 1944 ముంబైలో జరిగిన అతిపెద్ద అగ్ని ప్రమాదంలో 66 మంది ఫైర్ సిబ్బంది మరణించగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రతీ ఏడాది ఇదే రోజున అగ్నిమాపక వారోత్స వాలు చేస్తుంటారు. ఈ క్రమంలో స్థానిక ఫైర్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐ కరుణాకర్ చేతుల మీదుగా అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించే కరపత్రాలను ఆవిష్కరించారు. పలుచోట్ల పోస్టర్‌లను అంటించారు. వేసవిలో జరుగు అగ్నిప్రమాదాల నివారణకోసం ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఈ వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌లో ఎం మురళి, ఎక్సైజ్ సిఐ రాజేశ్వరరావు, స్థానిక ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంకటరెడ్డి, రాజా, చెన్నారావు, వెంకటేష్, నరేష్, బివిఎస్ కృష్ణబాబు, సిహెచ్ నరేష్, ఎఫ్‌బిఓలు సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాయిగూడెంలో వయోజన విద్య కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

పట్టణ సమీప పేరాయిగూడెంలో సోమవారం లిట్రసీ ఇండియన్ ట్రస్ట్‌ఆధ్వర్యంలో వయోజన విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ డేవిడ్ బ్రెయినాడ్ మాట్లాడుతూ అక్షరాస్యత హక్కు అందరికి సమానమే అని ముఖ్యంగా మహిళలు విద్యను అభ్యాసించి సమాజంలో అగ్రగామిగా ఎదగాలని అన్నారు. చదువు ఎందుకు అవసరమో అందరికి వివరించారు. ఈ సందర్భంగా లిట్రసీ ఉపాధ్యాయులు సోమరాజు గ్రామ పెద్దలతో కలిసి పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు.



## మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట,ఏజెన్సీ,ఏప్రిల్ 13 ప్రభాతవార్త ;



మండల కేంద్రంలోని గణేష్ పాడు, మొద్దులగూడెం, నాచారం,వడ్లగూడెం, ముష్టిబండ, రాచురిపల్లి, గ్రామ పంచాయతీలలో దమ్మపేట అర్బన్ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజురైన 13సీసీ రోడ్డు పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబ్కేర్ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులులర్పించారు. ఈ సందర్బంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగా నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజురైన నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభిచటం చాలా సంతోషంగా ఉందన్నారు.మరో 15 రోజులలో సిసి రోడ్లు పనులు పూర్తి చేస్తామన్నారు.ఆరోజు మళ్ళీ తిరిగి ప్రజలను కలుస్తానన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్,మార్కెట్ కమిటి చైర్మన్ వాసం రాణి,శ్రీను,గ్రామశాఖ అధ్యక్షులు చినశెట్టి చిట్టిబాబు,మాజీ సర్పంచ్ అత్తూలూరి వెంకటరామారావు,ఎంపిడివో రవీంద్ర రెడ్డి, కక్కిరాల రమేష్, యుగంధర్, పగడాల రాంబాబు, రోయ్యల కుమూర్, గోపి శాస్త్రీ, దోడ్డ బాస్కరావు, గట్ల సర్వేశ్వరావు, కృష్ణ, పెదబాబు, జేమ్స్ తదితరులు పాల్గోన్నారు.

## వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ జయంతి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

స్థానిక వ్యవసాయ కళాశాలలో ఎస్సీ, ఎస్టీసెల్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి అధ్యాపకుడు ఎం రామ్‌ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధన, బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు అడుగుజాడల గురించి వివరించారు. అంబేద్కర్ భారత దేశ రాజ్యాంగ కర్త గానే కాక ఒక విద్యావేత్తగా, ఒక ఆర్థిక శాస్త్ర నిపుణుడిగా, న్యాయ మంత్రిగా అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీసెల్ ఇంచార్జి డాక్టర్ కోటేశ్వర్, సిబ్బంది ఎం రామ్‌ప్రసాద్, డాక్టర్ ఐ కృష్ణతేజ, దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూమాత పోర్టల్

## - ఆందోళన చెందవద్దు అండగా ప్రభుత్వం

## - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూమాత పోర్టల్ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.సింగరేణి మండలం, క్లస్టర్ గేట్ కారేపల్లి, రొట్టమాకురేవు గ్రామం నందు సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి వెబ్ సైట్ ను ప్రారంభించిన సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతు కలలు రైతు ఆశలను రైతు సమస్యలను పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాభూభారతిని తీసుకువచ్చింది అన్నారు దీనిలోని ఎటువంటి తప్పులు దొల్లకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా భూములను కొల్లగొట్టి రైతులను నట్టేట ముంచే అనేక ఇబ్బందులు పాలు చేయడంతో దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో రైతు సస్యశ్యామలంగా ఉండాలని దృఢ సంకల్పంతో భూభారతి అనే రెవెన్యూ చట్టాలను అమల్లోకి తెచ్చింది అన్నారు. రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని రైతే రాజు కావాలని సదుద్దేశంతో రైతు ఎక్కడ సమస్య రాకూడదని ఈ విధంగా భూభారతని రూపొందించామని భూభారతి వల్ల ప్రతి ఒక్క రైతుకు లాభమే జరుగుతుందని తెలియజేస్తున్నాను. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని పలువురు మహిళలతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యం ఎలా ఉన్నాయని మహిళలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా బుర్ర భద్రమ్మ అనారోగ్యం పాలు అయిందని కుటుంబ సభ్యులు తెలపగా తక్షణమే ఆమెకు అందవలసిన సొమ్మును వచ్చేలా చూడాలని సిడిపిఓ కు చరవాణి ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ కరుణ శ్రీ ఏఈవోలు చంద్రకళ నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల ఇమ్మడి తిరుపతిరావు బానోత్ రామ్మూర్తి నాయక్ అడ్డగోడ ఐలయ్య కడియాల సుధాకర్ కురసం సత్యనారాయణ గుగులోతు భీముడు పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు మేదరి వీర ప్రతాప్ టోనీ మేదరి రాజా అజ్మీర్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళికి మార్గ దిక్సూచి డా. బి.ఆర్ అంబేద్కర్

## - చిన్నమునగాలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి,విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం..

## - జైభీమ్ నినాదాలతో మర్మోగించి బ్రహ్మ రధం పట్టిన గ్రామప్రజలు..

**కొణిజర్ల ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



ప్రపంచ మానవాళికి మార్గదర్శి దిక్సూచి ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మాత్రమేనని పలువురు మేధావులు నాయకులు ఉద్ఘాటించారు. సోమవారం ఏప్రిల్ 14 న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామంలో బిఆర్ అంబేద్కర్ మహాశయుని విగ్రహ ప్రతిష్టాపన ఆవిష్కరణ మహోత్సవాన్ని ఆ గ్రామ ప్రజలు అంగరంగ వైభోవంతో ఘనంగా నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో అశేష గ్రామ ప్రజలందరూ కలసి అంబేద్కర్ బస్టాండ్ సెంటర్ నందు ఒకే వేదికై అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపి జై భీమ్ నినాదాలతో గ్రామంలోని వాడవాడలా ర్యాలీ ప్రదర్శన నిర్వహించడంతో ప్రజలు ఓ దేవుని విగ్రహం తమ ఇంటి ముందు వెళితే నీళ్లు పోసి హారతిచ్చినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అభిషేకాలు అందించి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించడమే కాకుండా ఆ గ్రామం లోని ఇంటింట ప్రజలు చిన్న పెద్ద ముసలి ఆడ మగ అనే తేడా లేకుండా ర్యాలీలో పాల్గొని గ్రామంలోని అన్ని వీధులు తిరిగి జై భీమ్ నినాదాలతో మార్మోగించి తిరిగి అంబేద్కర్ బస్టాండ్ సెంటర్ వద్దకు చేరి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని చిన్నమునగాల గ్రామస్తులైన చిన్నపిల్లలు, గ్రామపంచాయతీ అధికారిని చిట్టెమ్మ, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, మహిళలు, అంబేద్కర్ కమిటీ సభ్యులందరూ కలిసి అంబేద్కర్ విగ్రహం పై ఉన్న ముసుకును ఓ పొడవాటి తాడుకు కట్టి దాన్ని వారందరూ తమ తమ చేతులతో లాగి ముసుకును తొలగించి అంగరంగ వైభోవంతో ఘనంగా విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని జరిగించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ మేధావులైన ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల్లో పుట్టి ఎన్నో వివక్షతలను దాటుకొని ఉన్నత విద్యలను అభ్యసించడమే కాకుండా తాను నేర్చుకున్న విద్యాజ్ఞానాన్ని తిరిగి వినూత్నమైన రీతిలో భారత రాజ్యాంగాన్ని రచించి భారతీయ ప్రజలకు అందించడమే కాక ప్రపంచం గర్వించదగ్గ గొప్ప వ్యక్తిగా గుర్తించబడడానికి ప్రధాన కారణం విద్య ద్వారా మాత్రమేనని గుర్తించి అట్టి విద్యా జ్ఞానాన్ని ప్రజలమైన మనమందరము ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే కాకుండా అట్టి విద్యా జ్ఞానతో ఇతరులను చైతన్యం చేసి మెరుగైన సమాజాన్ని సృష్టించే విధంగా ముందడుగులు వేస్తూ ఆ మహానీయుడైన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం చిన్నమునగాలలో ఉన్నత చదువులు చదివి నూతనంగా ఉద్యోగుల సాధించిన ఉద్యోగస్తులందరికీ, ప్రముఖులు,క్రీడా విజేతలకు సన్మానం చేయచేసి కార్యక్రమానికి ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు నాయకులు,అశేష గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

## - పడిపూజ, మహా అన్నదానం

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**



హరిహర సుతుడైన అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను సోమవారం కామేపల్లి షిరిడి సాయి బాబా మందిరం లో అత్యంత వైభ వంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు.మెండ్రు పుల్లయ్య గురుస్వామి, తాళ్లూరి జనార్ధ న్ గురు స్వామి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో తొలుత మహిళలచే కుంకుమార్చన అనంతరం భక్తులు ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప నామ స్మరణ చేస్తుండగా స్వామికి పంచామృత అభిషేకాలు, మహా పడిపూజ భక్తి శ్రద్ధలతో జరిపారు.ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి పై భక్తులకు అన్నప్రసా దం అందించారు.అనంతరం అయ్యప్ప గురుస్వాములకు, తిరుపతమ్మ గురు స్వాముల ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ యర్రా నాగార్జున్ రావు, సామ్య గురు స్వామి, కోటగిరి రాము, ఆరుద్ర బ్రహ్మచారి,నాగు బండి హనుమంతరావు,అంతోటి అచ్చయ్య, వెంకట్,అజ్మీర మహేందర్, భాస్కర్,కామా వెంకటేశ్వర్లు, కట్టా కిషోర్, భాగం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అంబేద్కర్ స్ఫూర్తితోనే రాజ్యాంగం

## - ఎస్సై బి. కొండలరావు

**తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని తల్లాడ ఎస్సై బి. కొండలరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం పెద్దదని, ఆ రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సైతో పాటు సెక్రటరీ వెంకటేశ్వరావును శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ముఠామేస్త్రి గొడ్ల వెంకటరత్నం, ఇస్నేపల్లి శ్రీను, కృష్ణార్జునరావు, ఏఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, కొత్తగూడెం బ్యాంక్ మేనేజర్ గొడ్ల మల్లయ్య, కొత్తపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లాడ పంచాయితీ కార్యాలయంలో....

తల్లాడ గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి ఎన్విఎంయూ కృష్ణారావు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. సిబ్బంది, జర్నలీస్టులతో కలిసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు.

### బిజేపి ఆధ్వర్యంలో...

బిజేపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మండల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు పూలమాల వేసి నివాళులర్పించారు.

# అగ్నిమాపక వారోత్సవాలు...!

## - పోస్టర్ ఆవిష్కరించిన వైరా ఏసిపి రెహమాన్

**వైరా,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



వైరా మండల కేంద్రంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు స్థానిక ఏసిపి రెహమాన్ చేతుల మీదుగా అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాటానడుతూ ఈ నెల14వ తేది నుంచి 20వ తేది వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఏసిపి రెహమాన్, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది, వీరభద్రం, సురేష్‌కుమార్, నరేష్, కె.వీరభద్రం, గోపాలరావు, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## వేంసూర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*వేంసూర్,ఏప్రిల్ 14,ప్రభాతవార్త:*



వేంసూరు మండలంలో సోమవారం రోజున ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలతో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేంసూరు గ్రామంలో వేంసూరు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, జగన్మోహన్ రావు, మాజీ సర్పంచ్ లు ఫైజుద్దీన్, వెంకటేశ్వరరావు, మండల నాయకులు యర్రా సత్యనారాయణ, వంట్ల కృష్ణార్జున రావు, గన్నె సురేష్, నియోజకవర్గ యూత్ నాయకుడు ఫక్రుద్దీన్, మల్లెలి నరసింహస్వామి, బీసీ సెల్ అధ్యక్షులు కోట సత్యనారాయణ, సుబ్బారావు, వేణు చారి, మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకేష్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గంధం శ్రీను, రమేష్, వెంకటేశ్వరరావు కరుణాకర్, మరియు ముఖ్య కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

*సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కిష్టారం ఓసి లో ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ సమాజంలోని అణగారిన బడుగు బలహీనవ పేద వర్గాలకు కార్మికులకు ఆయన చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ ఏఐటీయూసీ నాయకులు భరణి ఐఎన్టీయూసీ నాయకులు బాలాజీ ఎస్సీ ఎస్టీ పిట్ సెక్రెటరీ ఆంజనేయులు ఎస్సీ ఎస్టీ ప్రతినిధులు ప్రకాశం గోపాల్ స్వామి అడిషనల్ మేనేజర్ బాబు వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఆస్థి నష్టం వివరాలు తహసీల్దార్ కార్యాలయంలో అందజేయండి

*కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



కల్లూరు మండలంలో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా పడిన అకాల వర్షం, గాలి దుమారంతో రేకుల షెడ్లు తోపాటు ఆస్తి నష్టం జరిగిది. ఈ సందర్భంగా పూర్తి వివరాలను తహశీల్దార్ కు అందజేయాలని ప్రజలను కోరారు. అకాల వర్షం, గాలి దుమారంతో మండలంలో 29 రేకులు షెడ్డు లు నేలమట్టం, లేచిపోవటం జరగడం జరిగిందని ఈ విషయమై రెవెన్యూ అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగిందని ఇంకను నష్టపోయిన వారు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఇంటి ఫోటోలు దరఖాస్తుతో తహసీల్ధార్ కార్యాలయం కు హాజరు కావాలని కోరారు.

## సత్తుపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

*సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి వేడుకలు సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షు కార్యదర్శులు పాలకొల్లు శ్రీనివాస్ శివకృష్ణ ల ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ నాయకులు ఇవి రమేష్ , ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఈ సందర్భంగా ఈ వి రమేష్ నంబూరి రామలింగేశ్వ రావు లు మాట్లాడుతూ అంబేద్కరజీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది అని వారన్నారు. అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ కి భారత అత్యున్నత పుష్కారం భారతరత్న అవార్డు ఇచ్చి గొప్పగా కీర్తించారని, అలాగే అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించారని, మరియు దేశవ్యాప్తంగా అంబేద్కర్ జ్ఞాపకార్థం కొరకు ఆయన సూచించిన పెరిగినప్పటినుంచి చదువుకొని రాజ్యాంగాన్ని రచించేవరకు ఐదు ప్రదేశాలలో ఐదు స్మృతి వనాలు నిర్మించి జాతికి అంకితం చేశారని, ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ గారికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తిగా మరియు భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ గారిని గొప్పగా కీర్తించటం జరిగిందని రమేషు రామలింగేశ్వరరావు లు అన్నారు. . ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మెరుగు శేషగిరిరావు, మెరుగు శేషగిరిరావు, షేక్ రహమతుల్లా, తెనాలి అశోక్, చీకటి వసంతరావు, నరసింహమూర్తి, సాలి శివకృష్ణ, మంద శివ యాదవ్, మిట్టపల్లి నాగరాజు,శాలి కృష్ణ స్వామి, వంశీ కృష్ణ చారి,భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి గారు, కార్తీక్ యాదవ్ మరియు పెద్ద సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

*పెనుబల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:*



పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సోమవారం మండల కేంద్రమైన విఎమ్. బంజరు లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ప్రఖ్యాతిగాంచిన గొప్ప గొప్ప యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించిన అంబేద్కర్ విద్యావేత్తగా ఇతర విదేశాల్లో తాను విశాలవంతమైన జీవితం గడుపుతూ, ఎంతో సంపద సంపాదించే అవకాశం ఉన్నా ఏ ఒక్క రోజు కూడా అంబేద్కర్ జీవితం, సంపద గురించి ఆలోచించలేదన్నారు. తాను చదివిన చదువు, తన మేధస్సు, తన ఆలోచనలను అన్నియు కూడా భారతదేశ ఖ్యాతిని పెంచుతూ, భారతీయుల అభ్యున్నతికి ఉపయోగపడాలని అనుకున్నాడు తప్ప, ఏ ఒక్క రోజు కూడా తన ఎదుగుదలను ఆలోచించలేదు అన్నారు. అంబేద్కర్ ఆ రోజు ఆ విధంగా ఆలోచించాడు కాబట్టే ఈ రోజు భారతదేశం అనేది ప్రపంచదేశాల్లో అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒక్కటిగా గుర్తింపు లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట ప్రభాకర్, కొప్పుల గోవిందరావు , టీవీ రామారావు , మోరంపూడి మధు, వంగ గిరిజపతి, వంగ చిన్న పండు, ఎస్కె గౌస్, మల్లెల శ్రీను, తావు నాయక్, మరకాల చంటి, మరకాల వెంకీ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర..

*సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సత్తుపల్లిలో సోమవారం బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు, జై బాబు జై భీమ్ జై సం వేదాన్ పై ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు చల్లగుల్ల నరసింహారావులుపూలమాల వేసి ఆ మహానీయుడికి నివాళులర్పించారు. అనంతరం వారు రాజ్యాంగ పరిరక్షణ ప్రదర్శనను ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ మహాత్మా గాంధీ వారసత్వాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లేనని వారన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేసాలను రెచ్చగొడుతుందని ఆనంద్ బాబు నరసింహారావు చెన్నారావు లు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పింగళి శామ్యూల్ కమల్ పాషా ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ఘనంగా పూజలు

*సత్తుపల్లి ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణంలోని జె.వి.ఆర్ పార్కు ఎదురుగా ఏం చేసియున్న శ్రీ హరి హరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి పుట్టినరోజు ఉత్స వాలలో భాగంగా సోమవారం విష్యు దర్శనం సందర్భంగా మహా పడిపూజ, అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు అర్చకత్వంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం, ద్రోనంరాజు మల్లికార్జున శర్మ గురు స్వామి శిష్య బృందంచే సంకీర్తన నిర్వహించగా చేసిన భక్తులు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణాలు చెబుతూ మహా పడిపూజ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో అయ్యగారు పేట మహిళా భక్తులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు సభ్యులు రావి నాగేశ్వరరావు గుడిమెట్ల సోమేశ్వరరావు భీమిశెట్టి శ్రీనివాసరావు, దురిసేటి శ్రీనివాస్, రేపాకల శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీ శివకుమార్ గుడిమెట్ల కిషోర్ మిరియం సురేష్ తలసిల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని, అనేక సంస్కరణలకు రూపకల్పన చేశారని, అలాంటి అంబేద్కర్ అందరివాడు, ఆదర్శనీయుడని కూసుమంచి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు కొనియాడారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే మనం నేడు ఈ స్థితిలో ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి జర్నలిస్టులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కోశాధికారి గరిణె నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు పందిరి వెంకటరెడ్డి, సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జిల్లపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు



శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కొమ్ము వెంకటేష్, రాయబారపు రమేష్ తదితరులు హాజరయ్యారు.

# మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యేలు

- హాజరైన కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య
- రాజుపేట గ్రామంలో జై భీం బహుజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు పండుగలా ఆవిష్కరణ

**కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని రాజుపేట గ్రామం నందు సోమవారం జై భీమ్ బహుజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మహనీయుల విగ్రహాలకు పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమ సమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల




ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ కృషి మరువలేనిదని, కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మిస్తే ఆ రాజ్యాంగ సిద్ధాంతం అమలు చేయడానికి బాబు జగ్జీవన్ రామ్ పాటుపడ్డాడని తెలిపారు. భారతదేశంలో జగ్జీవన్ రామ్ అనేక పదవులు అలంకరించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశాడని, నేడు ఆహారం నిలవలు ఏర్పాటు చేసుకోవడానికి ఎఫ్ సిఐ గోడౌన్స్ బాబు జగ్జీవన్ రావ్ కృషి ఫలితమేనని గుర్తు చేశారు. ఆ మహానుభావుల ఆశయాలు కొనసాగిస్తూ అడుగుజాడల్లో యువతీ యువకులు ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామ జై భీమ్ సంఘం నాయకులు కిన్నెర ఉపేందర్, సబ్బు జానకి రామయ్య, సండ్ర నాగేందర్ కుమార్, ఉప్పల సురేష్, చింత శ్రీనివాస్, మందుల ప్రసాద్, సబ్బు వెంకటేశ్వర్లు, పాలేరు నియోజకవర్గ, కూసుమంచి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, గ్రామ అధ్యక్షులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

-వివిధ రాజకీయ పార్టీ నేతలు, పలు సంఘాల నాయకులు ఘనంగా నివాళులు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, నవభారత వైతాళికుడు, సామాజిక సమతా స్ఫూర్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఘనంగా కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడకలను సోమవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన పులిహోర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, భూక్య వెంకటేశ్వర్లు, కొండ కనకప్రసాదు, పయిడిమర్రి అజయ్, మారగాని పద్మారావు, బెల్లం పుల్లయ్య, మాదాసు ఆదాం, అప్పారావు, ఖమ్మం కాంతారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్



అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్



వెన్నపూసల సీతారాములు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నారాయణరావు, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, మైసా శంకర్, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, చిట్టెంశెట్టి వెంకటేష్ , గుడిబోయిన వెంకటేశ్వర్లు, కైలాసపు వెంకటేష్, గుడిబోయిన ముక్కంటి తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, గువ్వలగూడెం గ్రామం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బిజేపి నాయకులు కోటి హనుమంతరావు, కాళంగి వెంకటేశ్వర్లు, తాటికొండ పుల్లయ్య, మీగడ గోపి తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంఘాలు, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకలు, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పలువురు నాయకలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాక, ముజ్జుగూడెం గ్రామం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# మండల తహసీల్దార్‌గా ఓరుగంటి వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకారం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి మండల తహసీల్దార్‌గా సోమవారం ఓరుగంటి వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి మండల తహసీల్దార్‌గా పని చేస్తున్న జే.మాణిక్యరావు ఖమ్మం కలక్టరేట్‌కు బదిలీ అయ్యారు. దీంతో నూతనంగా మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓరుగంటి వెంకటేశ్వర్లుకు, బదిలీ పై వెళ్తున్న మండల తహసీల్దార్ జే.మాణిక్యరావుకు నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు గుండా బ్రహ్మం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి రియల్ ఎస్టేట్ ప్రతినిధులు జోగుపర్తి శ్రీనివాసరావు, అనంతు శేషగిరి, చిట్టెంశెట్టి వెంకటేష , షేక్.శంషేర్, ఆత్మార్ గోవిందు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రక్తదానం శిభిరం విజయవంతం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్తః**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ నందు ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరంను స్థానిక సిహెచ్‌సి హస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ, డాక్టర్ కే.రాజేష్ మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం యువత కృషి చేయాలని వారు చెప్పారు. అనంతరం ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ప్రతినిధులు హస్పిటల్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్ డాక్టర్ రహీం, హస్పిటల్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ వరకుమారి, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు ఉప్పలయ్య, సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్, సభ్యులు షేక్.నాగుల్‌మీరా, మార్తి మహేష్, కొత్తపల్లి వినోద్, స్థానిక గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో గ్రామాల్లో రెవెన్యూ సేవల పునరుద్ధరణ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

*పాల్వంచ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:*

భూభారతీ ఏర్పాటుతో గ్రామాల్లో రెవిన్యూ సేవల పునరుద్ధరణ జరుగుతున్నధని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం రైతు వేదిక వద్ద భూభారతి పోర్టల్ ప్రారంభం కార్యక్రమాన్ని లైవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వంలో ధరణి వలన భూ వ్యవస్థ



చిన్నాభిన్నమైందని దాన్ని ప్రక్షాళన పరిణామమే భూభారతి పోర్టల్ ఏర్పాటు అని అన్నారు. వ్యవస్థకు రూపకల్పన చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు రుణపడి ఉంటారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పి శంభో శంకర్,ఏ ఏ ఓ లు వై.సత్యం ఎం.సుజాత, ఎన్ అనురిక, జి.నరేష్, సొసైటీ డైరెక్టర్ చౌగని పాపారావు, మండల కాంగ్రెస్



అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి మాలోతు నంద నాయక్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కొండం పుల్లయ్య, గంధం నరసింహారావు, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, బండి అంబేద్కర్ కలకొండ నరసింహారావు, బ్రహ్మచారి, అజ్మీర రమేష్, బండి నాగరాజు, గోదాకృష్ణ, డేరంగుల చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

*కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ ధన్బాద్, రామవరం, కొత్తగూడెం, బాబుక్యాంప్‌లలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కొత్తగూడెంఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు, డిపార్ట్మెంట్లలో సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ ధన్బాద్, రామవరం, కొత్తగూడెం, బాబు క్యాంప్‌లలో అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అనంతరం కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సెంటర్‌లో సింగరేణి ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు, సెంట్రల్ కమిటీ నాయకులు భూటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్‌పాష, ఈ. మోహన్ రెడ్డి, కె. నటరాజ్, సి హెచ్ సాగర్, నాగేశ్వరరావు, బీ.సీ సెల్ సెక్రెటరీ వై రవి, బ్రాంచ్ నాయకులు ఎం.అశోక్,గోల్కొండ నవీన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ



వెంకటస్వామి, జల్లి కిరణ్, కొంచెం వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ నాయకులు, బ్రాంచ్ కమిటీ నాయకులు , ఫిట్ సెక్రటరీలు, అన్ని కమిటీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, ఉమర్, ప్రసాద్,రంగినేని, రెహమాన్, సత్యనారాయణ, రమేష్, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏరియాలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా రుద్రంపూర్‌లో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని, ముందుగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సింగరేణి ఎస్‌సి అండ్ ఎస్‌టి అసోసియేషన్ లైసన్ ఆఫీసర్స్, అసోసియేషన్ సభ్యులు పెద్ద మొత్తంలో హాజరైన అంబేద్కర్ అభిమానులు పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి లైసన్ ఆఫీసర్ బి.రామదాసు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, ఎస్ ఓ టు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి.



శివ కేశవ రావు, ఇన్చార్జి (సివిల్) పి.అచ్యుతరామయ్య, ఎస్‌సి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.వెంకట స్వామి, ఎస్‌టి అసోసియేషన్ సెక్రటరీ వి.హీరాలాల్, ఎస్.టి. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, ఎస్.సి ఎస్.టి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రెటరీ ఆర్.సురేష్, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇన్చార్జి క్వాలిటీ మదన్మోహన్, ఎంవిటీసీ మేనేజర్ జి లక్ష్మణ్, మేనేజర్ జికేఓసి మురళి, ఇంచార్జ్ ఆర్ సి హెచ్ పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ ఎం. మురళి, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, అధికారులు బి శంకర్, లింగ, అంబటి మోనిక వ్యవహరించారు వందన సమర్పణ ధారా కావ్య చేశారు, సేవ కొ ఆర్డినేటర్ సాగర్, అంబేద్కర్ విగ్రహ ఫౌండర్ గుడెల్లి యాకయ్య, సరిగంటి శ్రీనివాస్, గోద రమేష్, యూసఫ్, సేవా సెక్రెటరీ వై. అనిత,ఇతర అధికారులు, కార్మిక నాయకులు, అధిక సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.

## అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

*పాల్వంచ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:*

పాల్వంచ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.



## నాబార్డు నిధులతో చేపట్టిన రైస్ మిల్ షెడ్డు గాలి ధుమారానికి నేలపాలు

### మొదటి నుండి ఈ నిర్మాణంపై గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు



*తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

అధికారుల పర్యవేక్షణ తోడు పాలకవర్గం నిర్లక్ష్యంతో నాబార్డు నిధులతో చేపట్టిన రైస్‌మిల్‌కు సంబంధించి షెడ్డు ఆదివారం రాత్రి నేలమట్టమైంది. సొసైటీలను బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నాబార్డు ద్వారా మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీకు రూ. 2 కోట్లు మంజూరు చేయగా ప్రాథమికంగా షెడ్డు నిర్మించడం కోసం పాలకవర్గానికి రూ. 70 లక్షలకు పైగా నిధులు మంజూరు కాగా చైర్మన్ రైస్‌మిల్‌కు సంబంధించి షెడ్డు నిర్మాణం చేపట్టగా ఆదివారం వీచిన గాలికి నేలమట్టమైంది. మొదటి నుండి మిల్లు నిర్మాణ పనులు వివాదం కాగా, అక్రమాలు జరిగాయని పాలకవర్గ సభ్యులే ఫిర్యాదు చేయడంతో పనులు నిలిపివేశారు. ఏడాదికి పైగా అక్రమాలు జరిగాయని నిధులు మంజూరు చేయకుండా పనులు నిలిపివేయమని ఆదేశించడంతో కేవలం షెడ్డు వరకు నిర్మించగా, ఆ షెడ్డు కూడా కార్యచరణలోకి రాకముందే గాలికి నేలకు ఒరగడంతో పాలకవర్గ సభ్యులతో పాటు రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది గాలికే షెడ్డు నేలకూలడంతో పాలకవర్గ సభ్యులు షెడ్డు నిర్మాణంపై విచారణ జరపాలని కోరుతున్నారు.

### అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస కుమార్ విచారణ..

నాబార్డు నిధులతో చేపట్టిన షెడ్డు కుప్ప కూలిపోవడంతో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస కుమార్ సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా విచారణ జరిపి అధికారులకు నివేదిక సమర్పిస్తానని తెలిపారు. మిల్లుకు ఎన్ని నిధులు మంజూరయ్యాయని ప్రశ్నించగా తెలుసుకుని చెబుతానని సమాధానమిచ్చారు.

## ముగిసిన అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మ జాతర

### పొట్టేళ్ళతో ఊరేగింపు...నాలుగు వేల మందికి అన్నదానం





*తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

గత నాలుగు రోజుల నుంచి మండల పరిధిలోని అన్నారుగూడెంలో జరుగుతున్న అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్ది రావమ్మ జాతర సోమవారంతో ముగిసింది. గత నాలుగు రోజుల నుండి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వందల సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ముగింపు రోజు ఎడ్ల బండ్లతో భక్తులు ప్రదర్శనగా రాగా, ఆలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు పొట్టేళ్ళ బండిపై తరలివచ్చారు. ఈ తిరునాళ్ళు కూడా జరగడంతో భక్తులతో పాటు సాధారణ పౌరులు కూడా వచ్చి పాల్గొన్నారు. ఎంతో ప్రసిద్ధి గావించిన ఈ తిరునాళ్ళకు ప్రత్యేకత సంతరించుకుంది. సుమారు నాలుగు వేలకు మందికిపైగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోగా, ప్రభలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, దిరిశాల వెంకటయ్య, గోనా వేలాద్రి, నున్నా వెంకటేశ్వర్లు, గోపిశెట్టి నాగేశ్వరరావు, కోసూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో దళిత మహిళలు యువకులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా ప్రధాన వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు లకావత్ గిరిబాబు, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం కార్యదర్శి యాస నరేష్, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, తదితరులు మాట్లాడుతూ... అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది అన్నారు దేశ భవిష్యత్తును ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావితరాలకు స్ఫూర్తిగారించాలని కొనియాడారు అంబేద్కర్ ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమంలో దొండపాటి శ్రీనివాసరావు మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, ఏపూరి నతానియల్ కిరణ్ నాగులు మీరా షేక్ చాంద్ భాష వల్లమల చందర్రావు బానోత్ ధర్మ వల్లోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు పాల్వంచ పట్టణం, మండలం, సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట, ఇల్లెందు నియోజకవర్గాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలు నిజమైన మార్గదర్శకాలు అని, ఆయన కోసం మాట్లాడాలంటే విద్య కోసం మాట్లాడాలని, అంబేద్కర్ గారి ఆలోచనలు,మాటలు ప్రతీ ఒక్కరికీ దారి చూపాయని వక్తలు కొనియాడారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమకంటి పిచ్చిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, ఎం ఆర్ పి ఎస్ నాయకులు దేవంగి రామచందర్ ,ఐటిసి ఎంఈఎఫ్ అధ్యక్షులు మిరియాల నరసింహరావు, ఈ కార్యక్రమం ఐ టి సి ఎం ఈ ఎఫ్ గౌరవ అధ్యక్షులు చక్క వెంకటేశ్వర్లు. చక్క నరసమ్మ, దునుకు యాకయ్య, చింత భద్రం, బింగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**-బీసీ సంఘం ఆధ్వర్యంలో**

బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ నాయకులు చిప్పా రాజు లు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో**

భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాత సారపాకలోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిఆర్ యు యూనియన్ ప్రెసిడెంట్న్సి కొమ్ము శంకర్రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి రమణారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు,ఇలాంగి. లాలయ్య ,దాసరి.ప్రసన్న,పాలకుర్తి.ప్రభాకర్, బర్ల.రామకృష్ణ, పదముత్యం.రమేష్, కొంగ.మహేష్,చెలికాని.శివ,బయ్యని.శంకర్,తోట మల్ల.రాము,మాచర్ల.సంపత్, గోళ్ళ.అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**-మాల మహానాడు ఆధ్వర్యంలో**

అణగారిన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మాల మహానాడు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తుమ్మల.కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని సారపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు,ఇలాంగి. లాలయ్య ,దాసరి.ప్రసన్న,పాలకుర్తి .ప్రభాకర్, బర్ల.రామకృష్ణ, పదముత్యం.రమేష్, కొంగ.మహేష్,చెలికాని.శివ,బయ్యని.శంకర్,తోట మల్ల.రాము,మాచర్ల.సంపత్, గోళ్ళ.అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**-బిజెపి ఆధ్వర్యంలో**

మండల కేంద్రం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బీరక సాయిశ్రీను, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ నెంబర్ చుక్కపల్లి బాలాజీ జిల్లా కార్యదర్శి కేసగాని శ్రీనివాస్ గౌడ్,యువమోర్చ ఉపాధ్యక్షులు దుప్పటి సురేష్, మాజీ మండల అధ్యక్షులు గడ్డం సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి రవి పటేల్ పాల్గొన్నారు.

**-సిఐటియు ఆధ్వర్యంలో**

ఘనంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలుసిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో సిఐటియు మండల కన్వీనర్ పాండ వుల రామనాథం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాండ వుల రామనాథం, హమాలి, పంచాయతీ కార్మికులు బర్ల బాబు రావు, శెనగ అప్పారావు, పుట్టి రాజేష్, పొందు చిట్టిబాబు, పిల్లి లాలయ్య, వర్క చంటి, శెనగా మల్లేష్, పెరుమళ్ళ అజయ్, బొజ్జ ప్రసాద్, వర్కా కొండ య్య, శనగ రాంబాబు, పిల్లి ఆది లక్ష్మి, ఏ రాధ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్మిక నాయకుడు శంకర్ మృతి

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 14 – ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుడు, కాంట్రాక్ట్ హక్కుల పరిరక్షణ సంఘం ప్రెసిడెంట్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ రాసూరి శంకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం నుంచి గౌతంపూర్‌లోని తన ఇంటికి వెళ్లేందుకు ధన్బాద్ పోచమ్మ గుడి వద్ద బైక్‌పై ఇండికేటర్ వేసుకుంటూ రోడ్డు దాటుతున్న క్రమంలో విజయవాడ వైపు వెళ్తున్న ఒరిస్సాకు చెందిన బైక్ అతి వేగంగా వచ్చి బలంగా ఢీ కొట్టింది. దీంతో రాసూరి శంకర్ కిందపడి తీవ్ర గాయాలపాయ్యాడు. ఇది గమనించిన స్థానికులు 108 ద్వారా కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని, వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టీబీజీకేఎస్ నేతలు, బీఆర్ఎస్ నేతలు తీవ్ర సంతాపం తెలిపారు. టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ సంతాపం తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం


**సారపాక, ప్రభాతవార్త :**

బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన కూడలిలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ కోటమర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు చేయడం జరిగింది. ప్రజా గాయకులు కోటమర్తి శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు హాజరై అంబేద్కర్‌కు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డా.బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట నాయకులు పేరాల శ్రీనివాసరావు, వలదాసు వెంకట నర్సమ్మ బిజెపి నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, చుక్కపల్లి బాలాజీ, కేస గాని శ్రీనివాస్ గౌడ్, వెలిశెట్టి రామారావు, దుప్పటి సురేష్, కోడిబోయిన రవి పటేల్, టిడిపి నాయకులు తాళ్లూరి జగదీష్, కాంగ్రెస్ నాయకులు పూల పెల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ వాసు, బి ఆర్ ఎస్ నాయకులు తిరుపతి ఏసోబు, బాలి శ్రీహరి, బిట్ర సాయిబాబా, బి ఆర్ టి యూ యూనియన్ నాయకులు సానికొమ్మి శంకర్ రెడ్డి, టి ఎన్ టి యూ సి నాయకులు కర్రి రాజేంద్ర ప్రసాద్, కనుక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**-దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ .. చిన్నతనం నుంచే అంబేద్కర్ కులవివక్షను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ వేత్తగా సంఘ సంస్కర్తగా ఎదిగారని, అంటరాని తనం, కులనిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగంను తన ఆధ్వర్యంలో రచించి దిశా నిర్దేశ్యాన్ని చేశారని, స్వాతంత్ర్య భారతదేశ మొట్టమొదటి కేంద్ర శాఖ న్యాయమంత్రిగా బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అంబేద్కర్ ఆదర్శంగా నిలిచిన మహనీయుడని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరి కృషి చేసి సమాజ స్థాపనకు పాటుపడాలని ఈ సందర్భంగా సీఐ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.